


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX






PUBLISHED FROM: ANDHRA PRADESH & TELANGANA | సంపుటి: 3 | సంచిక: 317 | గురువారం, 13 నవంబర్, 2025 | ఎడిటర్: మహేష్ యాదవ్ | పేజీలు: 12 | వేల: 03/-




## ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

**న్యూఢిల్లీ,-నవంబర్ 12**

ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం

-మిగతా 2 లో



## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

- స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు జరగాలి
- అప్పుడే స్వదేశానికి వచ్చే విషయం ఆలోచిస్తా
- మాజీప్రధాని షేక్ హసీనా వెల్లడి

**న్యూఢిల్లీ**

: ప్రస్తుతం బంగ్లాలో అధికారంలో ఉన్న యూనస్ నేతత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ.. భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమె తిరిగి తన స్వదేశానికి వెళ్లే విషయంలో అక్కడి ప్రభుత్వానికి కొన్ని షరతులు పెట్టారు. స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పడే తాను తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే బంగ్లాలో అవామీ లీగ్ పార్టీ పై నిషేధం ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ప్రజలు కూడా కోరుకుంటున్నారని ఆమె తాజాగా పీటీఐకీ ఇచ్చిన ఈమెయిల్ ఇంటర్వ్యూలో చెప్పారు. మ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో బలమైన సంబంధాలు

-మిగతా 2 లో



పీసీసీ చీఫ్ గానే ఉంటా

# కేబినేట్ పై ఆశలేదు

నాకు సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'.

- మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది
- మంత్రి పదవి కోసం తానెప్పుడు అడగలేదు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ

**హైదరాబాద్,-నవంబర్ 12**

సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టిపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు.

-మిగతా 2 లో



## ఢిల్లీ పేలుళ్లు ఉగ్రదాడే

- తీవ్రంగా ఖండించిన కేంద్రకేబినేట్
- మృతులకు మంత్రివర్గం సంతాపం
- ఉగ్రవాదంపై పోరు కొనసాగుతుందని ప్రకటన

**న్యూఢిల్లీ**

దిల్లీ పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర కేబినెట్.. ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దిల్లీ కారు పేలుడు ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. దర్యాప్తు కొనసాగుతున్న తీరు, భద్రతా చర్యలు, ఆయా సంస్థల మధ్య సమన్వయంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు కేంద్ర కేబినెట్ మౌనం పాటించింది. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు

-మిగతా 2 లో

## బీఆర్ఎస్ కేటీఆర్ ఖేల్ ఖతం

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం అన్న వివేక్
- 25 నుంచి 30వేల మెజార్టీతో గెలుస్తున్నాం



**మంచిర్యాల,-నవంబర్ 12**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 నుంచి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని.. ఈ ఎన్నికలో హస్తం పార్టీ విజయంతో కేటీఆర్ పని ఖతం కానుందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల

-మిగతా 2 లో

## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

- రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్
- రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు
- రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష



**హైదరాబాద్, -నవంబర్ 12**

వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎలాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు.

-మిగతా 2 లో

# బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే



### ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం

- కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం
- ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు
- జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు

**నల్లగొండ, -నవంబర్ 12**

తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి

-మిగతా 2 లో

## 26/11 ముంబయి దాడుల తరహాల పేలుళ్లకు కుట్ర

- భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు
- ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి



2 లో

## మేడారంలో మంత్రుల పర్యటన

- పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు రాదు
- దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తాం
- పనులను పర్యవేక్షించిన మంత్రులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు



**ములుగు,-నవంబర్ 12**

మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,

-మిగతా 2 లో

## అమెరికాలో ప్రతిభావంతులు లేరు..

### విదేశీ ప్రతిభ అవసరమే : డొనాల్డ్ ట్రంప్



- అమెరికాకు చెందిన ఉద్యోగులు బయట నుంచి వచ్చే వారి దగ్గర నైపుణ్యాలు నేర్చుకోవాలి
- శ్రామిక శక్తి కొరతను తీర్చేందుకు విదేశీ ప్రతిభ అవసరం

**న్యూఢిల్లీ -అక్షరవేదం**

హెచ్-1బీ వీసాల విషయంలో కఠిన వైఖరి ప్రదర్శిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. తాజాగా తన స్వరం మార్చారు. విదేశీ ఉద్యోగుల నియామకాన్ని ఆపాలంటూ టెక్ సంస్థలను ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు మాత్రం తన వైఖరి మార్చారు. అమెరికాకు విదేశీ ప్రతిభ ( అవసరమేనని స్పష్టం చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇంటర్వ్యూలో భాగంగా విలేకరు 'మన దగ్గర చాలా మంది ప్రతిభావంతులైన కార్మికులు ఉన్నారు' అని అనగా.. అందుకు ట్రంప్ 'లేదు, మన దగ్గర లేదు' అంటూ బదులిచ్చారు. 'మనదగ్గర అంత ప్రతిభగల వ్యక్తులు లేరు. బయటి నుంచి వచ్చే వారి దగ్గర నుంచి ప్రజలు నైపుణ్యాలను నేర్చుకోవాలి' అని వ్యాఖ్యానించారు.

-మిగతా 2 లో

## తమది పేదల ప్రభుత్వం



- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం
- దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు
- జగన్ హయాంలో అంతా విధ్వంసమేనని విమర్శలు

**అన్నమయ్య,**

తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా

-మిగతా 2 లో

# ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

మొదటి తరువాయి

ప్రధాని ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసుపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

# ఢిల్లీ పేలుళ్లు ఉగ్రదాడే

మొదటి తరువాయి

కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ.25,060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికి ఈ మిషన్‌ను తీసుకొచ్చారు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# కేబినెట్ పై ఆశలేదు

మొదటి తరువాయి

నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. ఇంపార్టెంట్ వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు చేసినట్టు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు.

## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

మొదటి తరువాయి

కొనసాగించామని, యూనస్ తన మూర్ఖత్వంతో వాటిని బలహీనపరుస్తున్నారన్నారని హసీనా విమర్శించారు. కష్ట సమయంలో ఆశ్రయం కల్పించినందుకు మోడీ ప్రభుత్వానికి, భారత ప్రజలకు ఈ సందర్భంగా ఆమె కతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం విఫలమైందని, అలాంటి భయంకరమైన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. సమయంలో విద్యార్థి నాయకులు కూడా బాధ్యత తీసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు హాజరవడానికి తాను సిద్ధంగా ఉన్నానని షేక్ హసీనా తెలిపారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా తనను బలహీనపరచడానికి చేసిన కుట్రగా పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటి నుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు.

# మేడారంలో మంత్రుల పర్యటన

మొదటి తరువాయి

కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోదీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క - సారలమ్మ ఆదివాసీల అస్తిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# అమెరికాలో ప్రతిభావంతులు లేరు..

మొదటి తరువాయి

అమెరికాలో అనుకున్న స్థాయిలో ప్రతిభావంతులు లేరని ట్రంప్ అంగీకరించారు. శ్రామిక శక్తి కొరతను తీర్చేందుకు విదేశీ ప్రతిభ అవసరమేనని నొక్కి చెప్పారు. దేశంలో పారిశ్రామిక, సాంకేతిక రంగాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే విదేశీ ప్రతిభను ఉపయోగించుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. సరైన శిక్షణ లేకుండా తయారీ, రక్షణ రంగాల్లోని ముఖ్యమైన స్థానాల్లో నిరుద్యోగ అమెరికన్లను నియమించుకోలేమన్నారు. అమెరికాకు చెందిన ఉద్యోగులు బయట నుంచి వచ్చే వారి దగ్గర నైపుణ్యాలు నేర్చుకోవాలని ట్రంప్ సూచించారు.

# బీఆర్ఎస్ కేటీఆర్ ఖేల్ ఖతం

మొదటి తరువాయి

ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎలక్షన్స్‌లోనూ కాంగ్రెస్సే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం గొల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లలను వదిలారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రెండు నెలలుగా జూబ్లీహిల్స్ లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇన్‌చార్జులుగా నేను, సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, డివిజన్లు, బూత్ లీడర్లు, కార్పొరేషన్ చైర్మన్లు చాలా శ్రమించాం. రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ఉన్నతమైన స్థాయికి తీసుకొచ్చాం. జూబ్లీహిల్స్ లోనూ మత్యకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నం. చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటు చేస్త. గొల్లవాగు ప్రాజెక్టును మా



నాన్న కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి హయాంలో కట్టారు' అని వివేక్ గుర్తుచేశారు. 75 మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ అంబేద్కర్ కాలేజీలో ఉచితంగా సీటు ఇస్తామని, ఇందుకు గానూ రూ. 80 లక్షల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వివేక్ తెలిపారు. విశాఖ ట్రస్ట్ నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో రూ. 2.5 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక జూనియర్ కాలేజీ నూతన భవనాన్ని కలెక్టర్ కుమార్ దీపక్?తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వివేక్ విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలి సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం టీచర్ల కొరత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 51 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. తాను చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో మొదటగా విద్యకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

# వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

మొదటి తరువాయి

అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్, ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక



ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్కుల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

మొదటి తరువాయి

పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వాసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసిన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసిన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు.గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే కవిత పర్యటన నేపథ్యంలో నల్గొండలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను జాగృతి నాయకులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనిపై కవిత స్పందిస్తూ.. నల్గొండలో కోమటిరెడ్డికి తనకు పంచాయతీ లేదని.. కానీ తన ఫ్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. అరెస్టు చేసిన జాగృతి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు నల్గొండ వచ్చానని... పాలిటిక్స్ చేసేటప్పుడు గట్టి వాళ్లనే జాగృతి పోటీలో నిలబెడుతోందని అన్నారు. జాగృతి నాయకులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

## 26/11 ముంబయి దాడుల తరహాలో పేలుళ్లకు కుట్ర

భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు

ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి

**న్యూఢిల్లీ,**

:ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా



పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఢిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరి టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, ఢిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. ఇందులోభాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు.

# తమది పేదల ప్రభుత్వం

మొదటి తరువాయి

ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు వక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు.

# వారి ఆదాయం కోసం పిల్లల ఆరోగ్యంతో చెలగటం

**అంగన్వాడీ టీచర్లపై చర్యలు తీసుకోవాలి**

**టిడిపి సీనియర్ నాయకులు ఆగ్రహం**



ఆదోని ప్రతినిధి, నవంబర్ 12, నంది న్యూస్: ఆదోని నియోజకవర్గం లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది వారి వ్యక్తిగత ఆదాయం కోసం పిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్నారని టిడిపి సీనియర్ నాయకులు ఎల్ ఎల్ సి చైర్మన్ రామస్వామి, టిడిపి పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, అంబేద్కర్ నగర్ లక్ష్మీనారాయణ, రైతు సంఘం నాయకులు పాడవగల్ అయ్యన్న, గణేకల్ ఐటీడీపీ మండల అధ్యక్షులు విరుపాక్షి నెట్టకల్ టిడిపి నాయకులు మహేష్ యాదవ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. నాగలాపురం గ్రామానికి చెందిన చిన్నారులు అంగన్వాడిలో పౌష్టికాహారం లోపం వల్ల అస్వస్థతకు గురవడంతో బుధవారం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను వారు పరామర్శించారు. చిన్నారులకు పళ్ళు, బ్రెడ్ లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం తిమ్మప్ప చిన్నపిల్లలకు వైద్య ఖర్చులకోసం తన వంతు సహాయంగా ఇద్దరు చిన్నారులకు రూ 5 వేల రూపాయలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, కొంకా బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎప్పుడు కూడా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు బాధితులను ఆదుకోవడంలో ముందుంటున్నారని తెలిపారు. అలాగే టీడీపీ యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతీ నాయుడు ఎప్పుడు కూడా ఆర్థికంగా ప్రజలకు సేవ చేయడంలో ముందుంటారని తెలిపారు. అందులో భాగంగానే తాము ఈరోజు చికిత్స పొందుతున్న చిన్నారులకు సేవ కోసం ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. నాగలాపురంలో నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్లపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం టిడిపి నాయకులు లింగన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల యాదవుల కార్తీక వనభోజనాలను విజయవంతం చేయండి



నంద్యాల ప్రతినిధి. నవంబరు 12 . (నంది పత్రిక ):నంద్యాల పద్మావతి నగర్ శ్రీకృష్ణ మందిరం నందు ఈనెల 16.11.25 అనగా ఆదివారం యాదవుల కార్తీక వనబోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ నిర్వాహకులు బుధవారం కోరారు. యాదవ కార్తీక వనభోజన కమిటీ ఆధ్వర్యంలో యాదవ కార్తీక వనభోజన కార్యక్రమం నంద్యాల పట్టణ మరియు పరిసర ప్రాంత యాదవ బంధుమిత్రులు భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఉదయం 10 గంటలకు ఉసిరి చెట్టుకు పూజ కోటి దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. పిల్లలకు మహిళలకు పురుషులకు ఆటల పోటీలు,యాదవుల ఆత్మీయ పలకరింపులు. భోజనాలు అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. వందన సమర్పణ కార్యక్రమం ముగింపు. అన్ని కార్యక్రమాలను వీక్షించి భోజనం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు. అదేవిధంగా మన నంద్యాలలో ఉన్న యాదవ్ పెద్దలు పార్టీలకతీతంగా మాకు సహాయ సహకారాలు అందించారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాబోయే రోజుల్లో యాదవ సంక్షేమం కోసం వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. వేదిక మన శ్రీకృష్ణ మందిరము పద్మావతి నగర్ నంద్యాల. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పృధ్వీరాజ్ యాదవ్, విజయ గౌరీ యాదవ్, భోధనం చంద్రశేఖర్ యాదవ్ మెట్ల శ్రీనివాసరావు యాదవ్ డీవీ సుబ్బయ్య యాదవ్ పేరయ్య యాదవ్ మహేష్ యాదవ్ మధు యాదవ్ నందకుమార్ పాల్గొన్నారు

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

కర్నూలు, నంది పత్రిక.....పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పేర్కొన్నారు.బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలం చింతలముని కాలనీ 35 వ వార్డు లో గృహ ప్రవేశాల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 1 సెంటు మాత్రమే ఇచ్చారని, అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం కేటాయిస్తోందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేస్తోందని ఆమె పేర్కొన్నారు. బీసీ, ఎస్సీలకు ?50,000 కంటే ఎక్కువ, ఎస్టీలకు ?75,000 వరకు, కొన్ని ప్రత్యేక గిరిజన తెగలకు ?1 లక్ష వరకు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.. ప్రస్తుతం ప్రభుత్వం %ు×ణజూ% ప్రాజెక్టులలో మౌలిక వసతులు పూర్తి చేసి, ప్రజలకు ఇళ్లు అందజేయడానికి కట్టుబడి ఉందన్నారు. మార్చి చివరి నాటికి లబ్ధిదారులందరికీ ఇళ్లు నిర్మించుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇంటి నిర్మాణం చేపడుతున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 900 అర్బన్ ఇళ్లలో 501 ఇళ్లు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. అలాగే, ఈ నెల 17వ తేదీన %ు×ణజూ%లో 200 ఇళ్లు లబ్ధిదారులకు అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పేదల గృహస్వప్నాలను సాకారం చేయడంలో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా గృహనిర్మాణ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. త్వరలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (%ూహీళ్)–%రూరల్ కింద గృహనిర్మాణాలు ప్రారంభం కానున్నాయని జేసీ తెలిపారు. ఇంకా ఇల్లు లేని అర్హత కలిగిన వారు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం %ూహీళ్% పథకానికి తోడ్పాటుగా సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకే అందించేందుకు వివిధ కంపెనీలతో భాగస్వామ్యం ఏర్పరచిందని తెలిపారు. అలాగే ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి గృహనిర్మాణానికి ?2.50 లక్షల నుండి ?3.00 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందని, పొదుపు సంఘాల ద్వారా బ్యాంక్ రుణాలు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి చివరి నాటికి 5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగా కర్నూలు జిల్లాలో 70 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనే కల సాకారం కావడానికి ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని,ఎవరికైనా ఇంకా ఇల్లు రాకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సూచించారు.అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరైన లావణ్య, కుమ్మరి లక్ష్మి, ఏం. కమలమ్మ, మమతా, బి. సంధ్య తదితరులకు శాంక్షన్ లెటర్ లు అందజేశారు.బి. కృష్ణ వేణి, రేణుక ఇళ్లకు జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే గృహ ప్రవేశాలు చేయించి, లబ్ధిదారులతో మాట్లాడారు..ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిఆర్డిఏ పిడి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై బద్వేల్లో ఆగ్రహ జ్వాలలు

**– వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులు రోడ్డెక్కి బహిరంగ నిరసన**





బద్వేల్, నవంబర్ 12 (నంది పత్రిక): ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యను పేదలకు అందుబాటులోకి తీసుకురావాలనే మహత్తర లక్ష్యంతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఒకే కాలంలో ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించిన నాటి ప్రజా నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను తుంగలో తొక్కే ప్రయత్నం జరుగుతోందని బద్వేల్ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల కలల కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల బినామీలకు అప్పగించి పీపీపీ విధానంలో ధారాదత్తం చేయాలనే కుట్ర చేస్తున్నదని ఆరోపిస్తూ ప్రజా ఉద్యమ రూపంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బద్వేల్ వైయస్ఆర్ సీపీ ఇంచార్జ్ మరియు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి నేతృత్వంలో విద్యార్థులు, యువత, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బద్వేల్ టౌన్ ఎన్జీవో కాలనీలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ఉత్సాహభరితమైన నిరసన ర్యాలీగా బయలుదేరి, "ప్రైవేటీకరణ రద్దు చేయాలి!", "ప్రజల ఆస్తిని దోచుకునే కుట్ర ఆపాలి!", "చంద్రబాబు వంచన అంగీకరించము!" అంటూ నినాదాలతో పట్టణాన్ని మారుమ్రోగించారు. ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న నాయకులు, విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బహిరంగంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మరియు వైయస్ఆర్ సీపీ ప్రతినిధులు ఆర్డీవో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, వైద్య విద్య పేదలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ సీపీ బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ‚ "జగన్ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు కూడా వైద్య విద్యను చదవాలనే దృక్పథంతో ఈ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఈ నిర్ణయాలు ప్రజా ప్రయోజనాల కోసం తీసుకున్నవే. కానీ ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఈ కళాశాలలను తమ వ్యాపార మిత్రులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజా భవిష్యత్తుపై దాడి," అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ ‚ "ప్రజల కష్టార్జిత పన్నులతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రాష్ట్ర యువతకు ఆశాకిరణాలు. అవి ఇప్పుడు స్వప్రయోజనాల కోసం కొందరి చేతుల్లోకి వెళ్లిపోవడం రాష్ట్రానికి అపకారం. చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే వైయస్ఆర్ సీపీ నేతృత్వంలో ప్రజా ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం. ప్రతి జిల్లా, ప్రతి పట్టణం, ప్రతి విద్యార్థి ఈ ఉద్యమంలో భాగమవుతారు," అని హెచ్చరించారు.కార్యక్రమంలో విద్యార్థులు, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజల్లో ఉత్సాహం, ఆగ్రహం, ఐక్యత కలిసిన వాతావరణం నెలకొంది. ఈ నిరసన కేవలం బద్వేల్ వరకు పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అలజడి రేపుతోంది. ప్రజల ఆస్తిని కాపాడటానికి, పేదల పిల్లలకు వైద్య విద్య అవకాశాన్ని కాపాడటానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమం ఇప్పుడు మహా ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందుతోంది. "ప్రైవేటీకరణ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదు," అని యువత గళం విప్పింది. ప్రజల ఆస్తి %–% ప్రజలకే! వైద్య విద్య %–% పేదలకు హక్కు! చంద్రబాబు వంచనకు చెక్ పెట్టేది ప్రజలే! ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ మండల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి అనుబంధ విభాగాల నాయకులు, రాష్ట్ర మాజీ డైరెక్టర్లు, రాష్ట్ర మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అలాగే ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం

**– కందం తొక్కిన వైసీపీ శ్రేణులు**



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 12 ( నంది పత్రిక ) వైద్య కళాశాలలను, వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్రలు పన్నారని, ఇది ముమ్మాటికి దుర్మార్గమైన చర్యలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నేడు అన్ని నియోజకవర్గాల్లో ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీకి ఇచ్చిన పిలుపు మేరకు నేడు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ మార్కెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైసిపి స్టేట్ కౌన్సిల్ నెంబర్స్ సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, స్టేట్ వైసిపి మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి ఎంపీపి, ఆర్థర్ సైమాన్, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసిపి మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా వైసీపీ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్ వైసీపీ జిల్లా సెక్రెటరీలు దేవనగర్ బాషా, శివనాగిరెడ్డి, సాంస్కృతిక విభాగం వైసీపీ జిల్లా అధ్యక్షుడు టీవీ రమణ గోస్పాడు మండలం వైసిపి అధ్యక్షుడు పి పి రాజశేఖర్ రెడ్డి నంద్యాల మండలం వైసీపీ అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తమ రెడ్డి విజయ శేఖర్ రెడ్డి నంద్యాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు కౌన్సిలర్స్ కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జులు, సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నేతల ఆధ్వర్యంలో, వైసీపీ విద్యార్థి విభాగం, వైసీపీ నేతలు, శ్రేణులు నేడు నంద్యాల పట్టణం ఉదయానందా రెసిడెన్సీ నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రానికి పూర్వం నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 12 మెడికల్ కళాశాలలు ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు చేయని విధంగా ఏకంగా 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రానికి తీసుకు వచ్చారని పేర్కొన్నారు. మొదటి విడతలో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభించారని, ఈ కళాశాలల్లో 750 మెడికల్ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రారంభించిన మెడికల్ కళాశాలల్లో నంద్యాల ఉండటం, అందులో చదివిన ప్రథమ సంవత్సరంలో చదివిన విద్యార్థి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం గర్వకారణం అన్నారు. నంద్యాల మెడికల్ కళాశాలకు 16 పీజీ సీట్లు కేటాయించారని తెలిపారు. అలాగే 11 డిస్టింక్షన్ లు సాధించారని చెప్పారు. ఇటువంటి సమయంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రయత్నం విఫలం చేయాలని, పేదవారికి మెడికల్ విద్య అందకుండా చేయాలని కక్ష గట్టారని విమర్శించారు. ఇది ప్రజల ప్రభుత్వమా లేక ప్రైవేట్ ప్రభుత్వమా అని సూటిగా ప్రశ్నించారు. 2లక్షల కోట్లతో అమరావతి నిర్మిస్తానని ప్రగల్భాలు పలుకుతున్న ఈ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల నిర్మాణాలకు 5వేల కోట్లు కేటాయించలేరా అని ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యక్తులకు, వారి వ్యాపార ప్రయోజనాల కొరకు పీపీపీ విధానం తీసుకు రావడం కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.

# విద్యార్థులకు రిజ్యూమ్ బిల్డింగ్ కీలక విషయాలపై అవగాహన సదస్సు



నంద్యాల ప్రతినిధి. నవంబరు 12 . (నంది పత్రిక ):శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ఎంఎన్సీ లలో ఎంబీఏ లకు అవకాశాలు" అనే శీర్షికతో కెరీర్ మార్గదర్శక కార్యక్రమం నవంబర్ 12, 2025న నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా బ్రైట్ ఫైనాన్స్ ఇన్స్టిట్యూట్ బ్రైట్ ఫైనాన్స్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ నారాయణ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు కార్పొరేట్ రంగంలో, ప్రస్తుత పోటీ పరిస్థితుల్లో ఎలా అవకాశాలను గ్రహించాలి, అవసరమైన నైపుణ్యాలు, సరైన ప్రొఫైల్ తయారు చేయడం, ఇంటర్వ్యూ ప్రిపరేషన్, అలాగే రిజ్యూమ్ బిల్డింగ్ వంటి కీలక విషయాలపై సమగ్రమైన అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా కార్పొరేట్ రంగంలో తమ కలలను నెరవేర్చేందుకు అవసరమైన ప్రాథమిక సమాచారం, ప్రేరణ, పరిశ్రమలో ప్రస్తుత ధోరణులకు అనుగుణంగా నేర్చుకోవడం, మరియు బ్రైట్ ఫైనాన్స్ ఇన్స్టిట్యూట్ ద్వారా డెలాయిట్, ఐబీఎమ్ టీసీఎస్ వంటి ప్రతిష్టాత్మక ఎంఎస్ సి ల్లో 100 కు పైగా శాంతిరామ్ విద్యార్థుల ఎంపిక వంటి విజయాలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 2024 మరియు 2025 బ్యాచ్‌ల ఎంబీఏ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విభాగాధిపతి డాక్టర్.ఎ.కె. నీరజా రాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో కార్పొరేట్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఇలాంటి మార్గదర్శక కార్యక్రమాలు చాలా సహాయపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 2024 మరియు 2025 బ్యాచ్‌ల ఎంబీఏ విద్యార్థులు మరియు డిపార్ట్మెంట్ యొక్క ఇతర అధ్యాపక సభ్యులు పాల్గొన్నారు.

# రంగాపురంలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ.



బేతంచెర్ల నవంబర్ 12 ( నంది పత్రిక ): బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అబ్దుల్ అలీం మరియు డాక్టర్ ము ర్తుజావలి అధ్యర్యంలో,గ్రామాలలో కుష్టు వ్యాది ఎలా గుర్తించాలిపై శిక్షణ కార్యక్రమం జరిగింది. వ్యాధి లక్షణాలు స్పర్శలేని రాగి రంగు మచ్చలు,కనుబొమ్మలు మూసుకోక పోవటం, కాళ్ళు చేతులు తిమ్మిరిగా ఉండటం, కాళ్ళ చెప్పులు జారిపోవటం మొదలైన లక్షణాలు కనబడ టం ఉంటే, వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలిఅని డాక్టర్లు తెలిపారు. బేతంచెర్ల మండలంలోని గ్రామాలలో నవంబర్ 17 తేది నుండి 30 వ తేది వరకు ఆశా కార్యకర్తలు, వాలంటీర్స్, వైద్యసిబ్బంది ఇంటి ఇంటికి కుష్టు వ్యాది వారిని గుర్తించటానికి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రజలు సహకరించాలని వైద్యులు పేర్కొన్నారు,కుష్టు వ్యాదికి ప్రభుత్య ఆసుపత్రి లో ఉచితంగా మందులు లభించునని అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, ఎఎన్ఎంలు, ఆశాలు, మగ వాలంటీర్స్ తదితరులు పాల్గొనటం జరిగింది.

# నెల్లూరు నగరంలో జన సునామీని తలపించిన వైస్సార్సీపీ నిరసన కార్యక్రమం

- ఎటు చూసిన జనం, క్రిక్కిరిసిన విఆర్సీ సెంటర్...
- నిరసన హోరుతో మార్మోగిన నెల్లూరు నగరం
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నెల్లూరు నగర నియోజకవర్గం లో ఎగసిన ఉద్యమ పోరు.
- ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో దిగ్విజయంగా సాగిన నిరసన ర్యాలీ.
- భారీగా తరలివచ్చి నిరసన తెలియజేసిన విద్యార్థి, యువజన విభాగం నేతలు.
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కలెక్టరేట్ వరకు మారుమోగిన నినాదాలు.







నెల్లూరు నవంబర్ 12నంది పత్రిక : నెల్లూరు విఆర్సీ సెంటర్ లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ పోరు కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలతో పాటుగా యువజన, విద్యార్థి విభాగం నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విఆర్సీ కూడలి నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ.. కలెక్టరేట్ వరకు జన ప్రభంజనంలా సాగింది. మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన విద్యార్థి విభాగాల నేతల చేసిన నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం మారుమోగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ ని కలిసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకునేలా ప్రభుత్వానికి తమ అభ్యర్థనను తెలియజేయాలని కోరుతూ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభం అయ్యేవరకు కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే వై సి పి ప్రభుత్వంలో ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు. అయా కళాశాలలకు కేంద్రం నుంచి అన్ని అనుమతులు తీసుకువచ్చి ప్రారంభించే క్రమంలో మూడు దశల్లో పూర్తి చేసి ప్రజలకు అందించాలని నిర్ణయించారని అన్నారు. అందులో భాగంగా మొదటి దశలో కళాశాలలు పూర్తిచేసి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన కళాశాలలను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఈరోజు అవేమీ పట్టవు అన్నట్టుగా ప్రైవేటు వ్యక్తులకు ఆ కళాశాలలను అప్పగించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడు ఈ మెడికల్ కళాశాలలన్నిటిని వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులకు అప్పనంగా కారు చౌకగా కట్టబెట్టారని మండిపడ్డారు. ఈరోజు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేస్తున్నారని అన్నారు. మీవెంట మేముంటాం ఇది మా పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని ప్రభుత్వ వైద్యం పేదలహక్కని వారు ముందుకు రావడం చూస్తుంటే ఈ ఉద్యమానికి ఎంత బలం చేకూరుతుందో అర్థం అవుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు 175 నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీలు చేపట్టి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకునే దిశగా అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ రోజు నెల్లూరు నగర నియోజకవర్గంలో జరిగిన ఉద్యమ పోరు కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలియజేయడం చూస్తుంటే ప్రజల్లో ఈ ఉద్యమానికి లభిస్తున్న స్పందన అర్థమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సకల సదుపాయాలతో టిడ్కో ఇళ్లు

- 187 మంది లబ్ధిదారులకు 17న గృహాలు అప్పగింత
- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు నంది పత్రిక కర్నూలు నగర శివార్లలోని ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలను అన్ని సదుపాయాలతో తీర్చిదిద్దుతామని, ఈ నెల 17న 187 మంది లబ్ధిదారులకు ఇళ్లను అప్పగిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన టిడ్కో గృహాలను పరిశీలించారు. మరమ్మత్తులు, సదుపాయాలు, పనుల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. టిడ్కో కాలనీలో రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, రేషన్, పింఛన్, తాగునీరు వంటి సదుపాయాలను పూర్తిచేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు సౌకర్యవంతంగా నివసించేలా అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. గృహాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించారని వివరించారు. ఇటీవల మంత్రులు నారాయణ, టీజీ భరత్ సమీక్షలో తీసుకున్న నిర్ణయంలో భాగంగా 976 మందికి టిడ్కో గృహాలను అప్పగించాల్సి ఉండగా, తొలుత 17న 187 మంది లబ్ధిదారులకు అప్పగించి, తర్వాత ప్రతివారం అప్పగిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి టిడ్కో ఈఈ సూర్య నారాయణ, డిఈలు గుప్తా, నరేష్, టిడ్కో అధికారి పెంచలయ్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన విత్తనాలనే వాడండి

- ఏ వో అమిరున్నిసా బేగం



కొత్తపల్లి - నంది పత్రిక : రైతులు లైసెన్స్ డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి అమిరున్నిసా బేగం తెలిపారు బుధవారం మండలం లోని గోకవరం మరియు ఎదురుపాడు లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏ వో మాట్లాడుతూ రబీ లో మొక్కజొన్న తరవాత మినుములు, ఇతర పంటలు వేసుకుంటున్న రైతన్నలు కేజీ విత్తనానికి, 10 గ్రాములు ట్రైకోడేర్మావిరిడి తో విత్తన శుద్ధి చేసుకోవాలి.విత్తనశుద్ధి చేయడం వల్ల ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగులు ఆశించకుండా పంట ని రక్షించుకోవచ్చు అని రైతులకు తెలియచేసారు.రబీ 2025-26 నండి హెచ్డి బ్రాగ్ / హెచ్డి బర్లెయ్ / బ్లాక్ బర్లెయ్ టొబాకో సాగును ప్రభుత్వం నిషేధించింది అని రైతులు బ్లాక్ బర్ల ప్రోత్సహించరాదు అని తెలియచేసారు.వైట్ బర్లెయ్ టొబాకో సంబంధించి కింది నిబంధనలు అమలులో ఉంటాయి అని అన్నారు రైతులు మరియు కంపెనీలు తప్పనిసరిగా ఎం వో యూ/ 100% బైబ్యాక్ ఒప్పందాలు చేసుకోవాలి.కంపెనీలు బైబ్యాక్ ఒప్పందం ఉల్లంఘిస్తే, క్రిమినల్ కేసులు నమోదు అవుతాయ్నిరైతులు ఒప్పందం లేకుండా సాగు చేస్తే, ఆ పొగాకు నిల్వల విక్రయం కోసం ప్రభుత్వం బాధ్యత వహించదు అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రైతులు సేవ సిబ్బంది ఇమ్రాన్,విజయ్, రైతులు పాల్గొన్నారు.

# అబ్బి పురం గ్రామ గిరిజనుల ను ఐటీడీఎ గా చేర్చాలి



నంద్యాల ప్రతినిధి. నవంబరు 12 .(నంది పత్రిక ):అబ్బిపురం చెంచు గిరిజనులకు ఐటిడిఎ లో చేర్చాలని విజయవాడలోని గిరిజన సంక్షేమ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరంరాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కి డిమాండ్ ఇవ్వడం జరిగిందివిజయవాడలోని గిరిజన సంక్షేమ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య. రాష్ట్ర అధ్యక్షులు కారం దానయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మోటార్ రాముడు నంద్యాల జిల్లా గిరిజన సమాఖ్య నాయకులు తెలిపారు తుపాకుల వెంకటేశ్వర్లు అబ్బిపురం లక్ష్మయ్య. తెలిపారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ మహానంది మండలం అబ్బిపురం గ్రామంలో 42 చెంచు కుటుంబాలు పూరి గుడిసెలు వేసుకునిపూరి గుడిసెలు వేసుకుని దశాబ్దాలు గడుస్తున్న అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు.నంద్యాల జిల్లా కలెక్టర్ అన్ని గిరిజన తాండాలను పరిశీలిస్తూ అభివృద్ధి చేస్తున్నారని కానీ అబ్బిపురం గ్రామ గిరిజన తండాను పరిశీలించడంలో ఎందుకు నిలచయం కానీ అబ్బిపురం గ్రామ గిరిజన తండాను పరిశీలించడంలో ఎందుకు నిర్లక్ష్యంచేస్తున్నారో అర్థం కావడం లేదని ఇప్పటికైనా గానీ రాష్ట్ర గిరిజన సంక్షేమ అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశించి అబీపురం గ్రామ ని ఐటిడిగా చేర్చి అభివృద్ధి పరచాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# నేడు బండి ఆత్మకూరులో మౌలాలి స్వామి సరిగెత్తు



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 12: బండి ఆత్మకూరులో గురువారం నాడు మౌలాలి స్వామి సరిగెత్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు ఫేస్బుక్ స్టార్ట్ దంపతులు కుద్దూస్ ఆశ లు తెలిపారు. బండి ఆత్మకూరులో గ్రామ ప్రజల సహకారంతో మౌలాలి స్వామి సరగెత్ ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గురువారం అర్ధరాత్రి మౌలాలి స్వామి కొలువైన పెట్టెను గ్రామంలో ఊరేగిస్తామని పేర్కొన్నారు తరువాత స్వామి వారి పీర్లను గ్రామ సరిహద్దుల వరకు మేళతాళాలతో వైభవంగా ఊరేగింపును నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు భక్తులు స్వామివారిని దర్శించి కృపకు పాత్రులు కావాలని కోరారు మౌలాలి స్వామి సరిగెత్తు సందర్భంగా మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తగనిర్వహిస్తామని తగనంతరం బహుమతులు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు.తదానంతరం బహుమతులు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని మౌలాలి స్వామి సరిగెత్తును విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# పనులను గుర్తించండి

**-డిసెంబర్ నెల నుంచి పనులు కల్పిస్తాం... -ఏపీవో విమలమ్మ**




కొత్తపల్లి - నంది పత్రిక : మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా వేతనదారులకు ఉపాధి కల్పించేందుకు కొత్త పనులను గుర్తించాలని ఏపీఓ విమలమ్మ సూచించారు. బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం నందు ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్ పంటల సీజన్ పూర్తి అవుతుంది కాబట్టి గ్రామాలలోని ఫీల్డ్ అసిస్టెంట్లు త్వరితగతిన ఉపాధి వేతనదారులకు పనుల కల్పన కోసం కొత్త వాటిని గుర్తించాలన్నారు. డిసెంబర్ నెల నుండి ఉపాధి పనులు మొదలు పెట్టేందుకు ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ సన్నద్ధమవ్వాలన్నారు. పనులు గుర్తించి, ఎస్టిమేషన్ వేయించి, పనులు చేసేందుకు అనుమతులు పొందేందుకు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వలసల నివారణకు గ్రామాలలో అడిగినవారికి పనులు కల్పించే విధంగా గ్రామపంచాయతీ అనుమతుల కోసం తీర్మానాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఫేస్ అతంటికేషన్ ప్రక్రియను ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఫేస్ అతంటికేషన్ చేయించకపోతే ఉపాధి కూలీ పనికి వచ్చే అవకాశం కోల్పోతారన్నారు. కాబట్టి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ ఏ ఒక్క ఉపాధి కూలీని వదలకుండా ఫేస్ అతంటికేషన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికల స్థితిగతులను చూసి చలించిపోయిన జిల్లా కలెక్టర్...

- ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులను సాకటం ఎంతో కష్టమైన పని...
- ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగుల తల్లిదండ్రులకు మరింత ఓర్పును అందించాలని భగవంతుని ప్రార్థిస్తున్నా..
- దివ్యాంగులతో మమేకమై మాటామంతితో ఉత్సాహపరిచిన జిల్లా కలెక్టర్..
- వారికి స్వయంగా భోజనం వడ్డించిన జిల్లా కలెక్టర్
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది.. తల్లిదండ్రులు అధైర్య పడవద్దు..
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..



భీమవరం:చీఫ్ బ్యూరో నవంబర్ 12,నంది పత్రిక ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులను ఎంతో ఓర్పుతో సాకాల్సి ఉంటుందని, మీ ఇబ్బందులకు ఎల్లప్పుడూ ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని, ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు బుధవారం భీమవరం పట్టణంలోని గాలి రామయ్య మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత విలీన విద్య వనరుల కేంద్రం ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యంగా బాల బాలికల ఉచిత ఉపకరణాల పంపిణీ వైద్య నిర్ధారణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ బాల బాలికలను చాలా శ్రద్ధగా, ఓర్పుతో చూడవలసిన అవసరం ఉందని, దీనికి వారి తల్లిదండ్రులు పడే ఆవేదన ఏమిటో నేను అర్థం చేసుకోగలనన్నారు. ఇటువంటి పిల్లలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భవిత విలీన విద్యా వనరుల కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి విద్యను, ఫిజియోథెరపీ తదితర సేవలను అందించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా వారికి ప్రత్యేక ఉపకారణాలను అందజేసే నిమిత్తం ఎవరికి ఏ ఉపకారణాలు అందజేయాలో అనే పరీక్షలను దివ్యాంగుల వైద్య నిర్ధారణ శిబిరం ద్వారా గుర్తించి ఉపకరణాలను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య శిబిరాలను నవంబర్ 10వ తేదీ నుండి నవంబర్ 17 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 13న ఉండి నియోజకవర్గం లోని ఉండి, కాళ్ల, ఆకివీడు, పాలకోడేరు మండలాలకు సంబంధించి ఉండి ఎంపీపీ స్పెషల్ స్కూల్ నందు, 14వ తేదీన నరసాపురం నియోజకవర్గం సంబంధించి నరసాపురం, మొగల్తూరు మండలాలకు నరసాపురం శ్రీహరి పేట ఎంపీపీ స్కూల్ నందు, నవంబర్ 15న తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాలకు పెంటపాడు పోస్ట్ బేసిక్ గర్ల్స్ హై స్కూల్ నందు, నవంబర్ 17న తణుకు నియోజకవర్గానికి సంబంధించి తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాలకు తణుకు మున్సిపల్ పీఎస్ అండ్ హెచ్ ఎస్ నెంబర్.1 నందు నిర్వహించడం జరుగుతుందని, వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆచంట, పాలకొల్లు నియోజకవర్గాల్లో శిబిరాలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, ఈ రెండు శిబిరాలలో దివ్యాంగుల పిల్లల అసెస్మెంట్ పూర్తి చేసి సుమారు రూ.10.46 లక్షల విలువైన ఉపకరణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిని సక్రమంగా వినియోగించడం ద్వారా దివ్యాంగులకు కొంత ఫిజియోథెరపీ, ఇతర యాక్టివిటీ సమకూరతాయని, పిల్లలను కూడా ఉత్సాహపరచడానికి ఉపకరిస్తాయని తెలిపారు. దివ్యాంగుల తల్లిదండ్రులు అధైర్య పడకుండా శ్రద్ధగా భవిత కేంద్రాల్లో చదువుకోవడానికి పంపించాలని, తద్వారా మానసిక ఎదుగుదలకు కూడా తోడ్పడుతుందన్నారు. అనంతరం ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యంగా బాలబాలికుల తల్లిదండ్రులకు ఉపకరణాల కిట్లను అందజేశారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాటామంతి కలిపి వారిలో చిన్న పిల్లలా కలిసిపోయి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంలో వారి తల్లిదండ్రుల్లో మనో ధైర్యాన్ని నింపారు. అనంతరం దివ్యాంగ పిల్లలకు స్వయంగా భోజనాన్ని కొసరి కొసరి వడ్డించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.శ్యాంసుందర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సిహెచ్.సుబ్రహ్మణ్యం, ఐఇ కోఆర్డినేటర్ టి.శ్రీనివాస్, హెడ్మాస్టర్ పి.శ్రీనివాసరావు, ఐఈఆర్టీ, ఐ ఈ డి ఎస్ ఎస్ టీచర్లు, ఫిజియోథెరఫిస్టులు, అలిమ్ కో కంపెనీకి సిబ్బంది, ఆయాలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య అభివృద్ధికి మూలం విద్య ప్రదాత మూర్తి రాజు చిరస్మనీయం: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం:చీఫ్ బ్యూరో నవంబర్ 12,నంది పత్రిక చదువే అభివృద్ధికి మూలం అని గ్రహించి, విద్యకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించిన మూర్తి రాజు దాతృత్వం అనుసరణీయంఅని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.లి బుధవారం విద్యాదాత, గాంధేయవాది చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద్ (మూర్తి రాజు) 13వ వర్ధంతి సందర్భంగా జువ్వలపాలెం రోడ్ లోని ఆయన విగ్రహం వద్ద సర్వోదయ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని మూర్తి రాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 110 సంవత్సరాల క్రితమే విద్య ఎంత అవసరమో, మరి ముఖ్యంగా ఆడపిల్లలకు ఎంత అవసరమో గుర్తించి వందలాది విద్యాసంస్థలను నెలకొల్పిన మహనీయుడు, విద్యాదాత, గాంధీయవాది మూర్తి రాజు మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. వినోదబావే భూదానోద్యము పిలుపుకు తృణప్రాయంగా వందలాది ఎకరాల భూమిని అందజేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఇటువంటి దాతృత్వం కలిగి స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల వలనే నేడు ప్రతి ఒక్కరికి విద్య చేరువైందన్నారు. అలాగే వృద్ధాశ్రమలకు, కుష్టు వ్యాధి కాలనీలకు స్థలాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వీరు 68 ఉన్నత పాఠశాలలు, 10 జూనియర్, డిగ్రీ కళాశాలు, రెండు పీఈటి కళాశాలు, 5 ఓరియంటల్ పాఠశాలలను నెలకొల్పిన విద్యా ప్రదాత గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి తద్వారా ఉపాధిని కల్పించారన్నారు. సుమారు 30 సంవత్సరాలు శాసనసభ్యులుగాను, దేవాదాయ ధర్మాదాయ శాఖ, విద్యా శాఖలకు మంత్రిగా వారి సేవలు అనన్యమన్నారు. వారు నిర్మించిన విద్యాసంస్థలలో ఒక్కదానికైనా వారి పేరును పెట్టుకోలేదని, జాతీయ నాయకుల పేర్లున ఆ విద్యాసంస్థలకు నామకరణం చేయడం ఎంతో నిరాడంబరత స్ఫూర్తిస్తుందన్నారు. మానవతా మూర్తిగా, గాంధీయవాదిగా, ధర్మ మార్గాన నడిచిన వ్యక్తులను ఎల్లప్పుడు స్మరించుకుంటూ వారి మార్గంలో కొంతైనా అనుసరించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మూర్తి రాజు వర్ధంతి సందర్భంగా సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాద రాజు, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, మానవతా సంస్థ ప్రతినిధులు చింతలపాటి రామకృష్ణ రాజు, బుద్ధ రాజు వెంకటపతి రాజు, పెనుమత్స రామ్మోహన వర్మ, అల్లూరి సీతారామరాజు సేవా సమితి ప్రతినిధులు కలిదిండి గోపాలకృష్ణంరాజు, చెరుకువాడ సుబ్రహ్మణ్యం, మంతెన రామలింగరాజు ఫౌండేషన్ ప్రతినిధి చేకూరి ఝాన్సీ, కార్మూరి బాబు, కలిగొట్ల గోపాల శర్మ, ఎస్ ఎస్ ఎన్ రాజు, అల్లు శ్రీనివాస్, అల్లూరి సాయి దుర్గ రాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పీలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయనివ్వం.




ఎమ్మెల్యేవై.బాలనాగిరెడ్డి ధర్నాలో మాట్లాడుతూ... మంత్రాలయం నవంబరు12 (నందిదినపత్రిక ప్రతినిధి) స్వాతంత్ర్యం గతంలో వచ్చినప్పటి నుండి మనరాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు ఉండగా, 2019లో రాష్ట్రముఖ్యమంత్రి స్థాయిలో జగన్మోహన్ రెడ్డి ఒకే సారి ఏకంగా 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వీటిలో ఐదు మెడికల్ కళాశాలలను 2023-24లో గత ప్రభుత్వంలోనే వాటిని ప్రారంభించారు. తద్వారా 750 ఎంబీబియస్ వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆసుపత్రులను బోధనా ఆసుపత్రులుగా బలోపేతం చేశారు. అనంతరం గత యేడాది చంద్రబాబు గద్దెనెక్కడంతో వైద్యకళాశాల లకు గ్రహణం పట్టుకుంది. 50 సీట్లలో పాడేరు మెడికల్ కాలేజీ ఎట్టకేలకు ప్రారంభం అయినా వంద సీట్లకు కోత పడింది. ఇక పులివెందుల వైద్యకళాశాలకు ఎన్ఎంసీ అనుమతులు ఇచ్చి నప్పటికీ ఆరును వద్దంటూ చంద్రబాబు సర్కారు అడ్డుపడి లేఖ రాసింది. చంద్రబాబు కక్షపూరిత విధానాలతో రెండేళ్ళలో రాష్ట్రం ఏకంగా 2450 ఎంబీబీఎస్ సీట్లను కోల్పోయింది. రులక్ష కోట్ల విలువైన సంపదలాంటి ప్రభుత్వం ఏకంగా కొత్త వైద్య కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని నిర్ణయించారు. దీన్ని తీవ్రంగా ఈ విధానాన్ని నిరసిస్తూ, వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ ఉద్యమ కార్యాచరణ రూపొందించింది. ప్రభుత్వ వైద్యకళాశాలను ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమంగా నానాటికి ఉధృతం అవుతోంది. నిజానికి కేవలం రు 5వేల కోట్లు ఖర్చు చేస్తే 10 కొత్త వైద్యశాలలు ప్రభుత్వరంగంలోనే పూర్తి అయి అందుబాటులోకి వస్తాయి. కేవలం 17నెలల్లోనే చంద్రబాబు సర్కారు రు2.50 లక్షల కోట్ల అప్పులు చేసింది. అందులో కేవలం రు 5వేల కోట్లను మెడికల్ కాలేజీల కోసం ఖర్చు చేయడానికి చంద్రబాబుకు మనసు రాకపోవడంతో ప్రజల్లో ఆగ్రహాగ్ని పెళ్ళుబికింది. ఇందులో భాగంగా బుధవారం మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైసీపీ జిల్లా ఇంచార్జి వై. ప్రదీప్ కుమార్ రెడ్డిల నేతృత్వంలో వేలాదిమంది ప్రజలతో మంత్రాలయం స్తానిక వైఎస్సార్పీ సర్కిల్లో మహాదర్నా జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి గారు చంద్రబాబు సీఎంగా ఉండి మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలనినిర్ణయించడం వెనుక ఆంతర్యం ఏమిటని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు కుయుక్తులతో బిడ్డనిచ్చిన చిరస్మరణీయుడు ఎన్టీ రామారావుకు వెన్నుపోటు పొడిచి రాష్ట్రఅధికారం దొడ్డిదారిన చేపట్టిన కారణంగా ఎన్టీ రామారావు కుమిలిపోతూ మృతిచెందటం రాష్ట్రమంతా తెలుసు.మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు రాబోయే ఎన్నికల్లో ఓట్లు దండుకొనే ఉద్ధేశ్యంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటుచేస్తే మహిళలు వారి ఓట్లు తనకే వస్తాయని ఆశతో ఉన్నట్లు ఉన్నాడు. ఇది జరిగేపనికాదు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైపే ఉంటాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పేర్కొన్నాడు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కంకణాల కృష్ణవేణి ఇంటి నిర్మాణం పూర్తి..

- ఉపముఖ్యమంత్రి ఆదేశాలతో మూడు నెలల కాలంలోనే ఇంటి నిర్మాణం పూర్తిచేశాల చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్..
- నేడు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సామూహిక గృహప్రవేశాలు కార్యక్రమంలో భాగంగా ఆకువీడు మండలం తాళ్లకోడు లే అవుట్ లో కంకణాల కృష్ణవేణి ఇంటిని ప్రారంభించి తాళాలు అందజేసిన పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన కంకణాల కృష్ణవేణి ..
- అందరూ కలుస్తున్నారు, నేను కలిస్తే పోయేదేముందిలే అనుకున్నా కానీ ఇంత త్వరగా ఇల్లు నిర్మించి ఇస్తారని ఊహించలేదు... లబ్ధిదారు కృష్ణవేణి.





ఉండి: చీఫ్ బ్యూరో నవంబర్ 12,నంది పత్రిక రాష్ట్రవ్యాప్తంగా పీఎంఏవై గృహప్రవేశాలు సందడి నెలకొన్నవేళ, పశ్చిమగోదావరి జిల్లా ఆకువీడు మండలం తాళ్లకోడు లేఅవుట్ నందు కంకణాల కృష్ణవేణి ఇంటి వద్ద రెట్టింపు సంతోషం నెలకొంది. మంగళగిరి జనసేన పార్టీ ఆఫీసు నందు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను కలుసుకున్న కంకణాల కృష్ణవేణి నాకు ఇంటి స్థలం మంజూరు చేశారు కానీ, ఇంటిని నిర్మించుకునే స్థోమత లేదని, ఇంటిని నిర్మించి ఇప్పించవలసిందిగా విన్నవించడం జరిగింది. ఆమె అభ్యర్థనను ఆలకించిన ఉప ముఖ్యమంత్రి వెంటనే పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్కు ఆదేశాలు ఇవ్వడం, జిల్లా కలెక్టర్ స్వీయ పర్యవేక్షణలో ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి అందజేయడంతో నేడు కృష్ణవేణి కి సొంత ఇంటి కల సాకారం అయ్యింది. ఇంటి నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రూ.1,50,000/- లు సమకూర్చగా, గృహ నిర్మాణ శాఖ మంజూరు చేసిన రూ.1,80,000/- లు మొత్తం రూ.3,30,000/- లతో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణాన్ని అద్భుతంగా నిర్మించడం జరిగింది. నేడు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా కంకణాల కృష్ణవేణి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఇంటి తాళాలను కృష్ణవేణికి అప్పగించడం జరిగింది. లబ్ధిదారు కంకణాల కృష్ణవేణి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఏ ఆధారం లేని పేదల పట్ల వారికి ఉన్న దయ, జాలి ప్రతిరూపంగా నేడు ఈ గృహం నాకు సమకూరిందని, లేకపోతే నేను జీవితంలో ఇంటిని నిర్మించుకోలేననీ ఆమె తెలిపారు. నూతన గృహప్రవేశం గృహప్రవేశం కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, డిఈ పి.శివరామరాజు, ఏఈలు కె.నాగేంద్ర, ఎమ్.ఎస్ అభితేజ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కె.శ్రీనివాసరావు, కుప్పనపూడి గ్రామ సర్పంచ్ ముత్యాల అనురాధ, ఆకివీడు ఎక్స్ ఏఎంసీ చైర్మన్ మోతుపల్లి ప్రసాద్, ఉండి నియోజకవర్గం జెఎస్పి ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, ఎంపీపీ కటారి జయలక్ష్మి, ఎంపీటీసీ బంటుమిల్లి పుణ్యవతి, నగర పంచాయతీ చైర్మన్ జె.హైమావతి, ఏఎంసీ చైర్మన్ బొల్లా వెంకట్రావు, టిడిపి నాయకులు మద్దిశెట్టి త్రిమూర్తులు, బిజెపి నాయకులు కట్ రెడ్డి ఏడుకొండలు, కూటమి నాయకులు జన్ను గోపిరాజు, బండి కొండ, వెలగపల్లి అప్పులు, కోపల్లి సాయిబాబు, అల్లాడి బాలాజీ, ఎంపీవీఎస్ నాగమణి, పిల్లా బాబులు, గంధం ఉమా, ముత్యాల శివయ్య, గృహ నిర్మాణ శాఖ డిఈ, ఏఈలు, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గోమాతల గోడు తప్పదు



పోరుమామిళ్ల, నవంబర్ 12(నంది ప్రతిక): విశాఖపట్నంలో 11/11/2025 న జరిగిన సంఘటనలతో భారతదేశంలో ఉన్న ప్రజలు హృదయాలు హిందుత్వ సంస్థల ప్రతినిధులు తల్లడిల్లి పోయారు. సుబ్రమణ్యం గుప్తా గోవులను గోమాంసముగా తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని తెలుసుకొని అతని గోడౌన్లను చెక్ చేస్తే 189 టన్నులు గోమాంసం దొరికినది. మన భారత దేశంలో గోవులను గోమాతగా మనం పిలుస్తాము. ఒక సనాతన ధర్మంలో పుట్టిన సుబ్రహ్మణ్యం కఠినంగా శిక్షించి ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అతని కఠినంగ శిక్షించాలని హిందుత్వ సంస్థల ప్రతినిధులు బెల్లంకొండ ఫణి రావు. ఉండేలా శ్రీనివాస్ రెడ్డి. బాల రంగయ్య రాఘవరెడ్డి.కిరణ్. సుమంత్ రెడ్డి పాల్గొన్నారు

## ఢిల్లీ కారు బాంబుదాడి అమానుషం

**– దాడికి కారకులైన వారిని వెంటాడి వేటాడాలి**



– తెలుగు యువత అధ్యక్షులు వంగా రవీంద్ర రెడ్డి . పోరుమామిళ్ల/ కాశినాయన, నవంబర్ 12(నంది ప్రతిక): దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట వద్ద సోమవారం జరిగిన కారుబాంబు దాడి చాలా అమానుషం అని, దుర్మార్గమైన చర్య అని కాశినాయన మండల తెలుగు యువత అధ్యక్షులు వంగా రవీంద్ర రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ దుస్సంఘటనను టీవీలో చూసిన వెంటనే తీవ్ర దిగ్భ్రాంతికి లోనయినట్లు తెలిపారు. నిత్యం రద్దీగా వుండే చారిత్రాత్మక ఎర్రకోటకు అతి సమీపంలో కారులో బాంబు పేలుడు సంభవించడం, పలు వాహనాలతోబాటు తొమ్మిది మంది ప్రాణాలు అగ్నికి ఆహుతి కావడం అమానుషం అన్నారు. 24 మంది తీవ్ర గాయాలపాలవ్వడం, కొంత మందికి విషమంగా ఉండడం బాధాకరం అన్నారు. ఇలాంటి దుర్మార్గానికి పాల్పడిన వారిని కేంద్ర ప్రభుత్వం వెంటాడి వేటాడాలని రవీంద్రారెడ్డి కోరారు. ఇలాంటి సంఘటనలు మళ్లీమళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## క్లోజ్ చేసిన అర్జీలను తిరిగి పరిశీలించిన ఆర్డీవో చంద్రమోహన్



పోరుమామిళ్ల, నవంబర్ 12 (నంది ప్రతిక): పోరుమామిళ్ల మండలంలో ప్రజల అభ్యర్ధనలపై స్పందిస్తూ బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ బుధవారం మండలానికి విచ్చేశారు. గతంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో అందిన 64 అర్జీలను సంబంధిత అర్జీదారులు హాజరుకాకపోవడంతో మూసివేయడం జరిగింది. అయితే, ప్రజల సౌకర్యార్థం ఆ అర్జీలను తిరిగి పరిశీలించాలని నిర్ణయించిన ఆర్డీవో, మళ్లీ అర్జీదారులను పిలిపించారు. ఈ నేపథ్యంలో బుధవారం 64 మందిలో 23 మంది అర్జీదారులు హాజరయ్యారు. హాజరైన వారి ఫైళ్లను ఆర్డీవో స్వయంగా పరిశీలించారు. ప్రతి అర్జీదారుడి ఫిర్యాదుపై సవివరంగా సమీక్ష జరిపి, సంబంధిత ప్రత్యర్థులకు నోటీసులు పంపించాలని తహసీల్దార్కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్డీవో చంద్రమోహన్ తెలిపారు.

## ఎపి కౌలు రైతు సంఘం రెండవ మహాసభలను జయప్రదం చేయండి.



బేతంచెర్ల నవంబర్ 12 ( నంది ప్రతిక ). ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం నంద్యాల జిల్లా 2 వ మహాసభలను జయ ప్రదం చేయాలని ఏపిరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు బేతంచెర్ల మండల రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షులు సి.మద్దిలేటి స్వామి, మండల నాయకులు వేముల తిరుపాలుకోరారు బుధవారం నాడు బేతంచెర్లలో రైతు,కౌలు రైతులకు కర పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఈ నెల 16వ తేది సోమవారం నంద్యాల పట్టణంలో గల టి.నరసింహయ్య భవన్ (యస్బిఐ కాలనీ రోడ్) లో కౌలు రైతు సంఘం 2 వ మహాసభలు జరుగును అన్నారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయంలో ప్రధాన రాష్ట్రం ముఖ్యంగా అందులో మన నంద్యాల జిల్లా ప్రధాన మైందన్నారు. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు ఉండగా, మన నంద్యాల జిల్లాలో సుమారు1లక్ష 20 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. వ్యవసాయం సంక్షోభంలో ఉంటే, రైతులు అనేక కష్టాలు పడుతుంటే,మరి కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నదన్నారు. కౌలు రైతులకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన అన్న దాత సుఖీభవ పథకం ద్వారా 20 వేల రూపాయలు ఒకే సారి కౌలు రైతుల అకౌంట్ లలో జమ చేయాలని, భూ యజమానితో సంబంధము లేకుండా 2 లక్షలరూపాయల వరకు కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని, ఆర్బిఐ గైడ్ లైన్స్ ప్రకారం హామీ షరతులు లేకుండా 2 లక్షల వరకు పంట రుణాలు ఇవ్వాలని, దేవాదాయ భూములను కౌలుకు తీసుకున్న రైతు లందరికీ ఇవ్వాలని అన్నారు.అందు కోసం ఈ విధానాలు అమలుకై ఈ నెల16 వతేది సోమవారం, నంద్యాల లోని టి.నరసింహయ్య భవన్ లో జరుగు ఏపి రైతుసంఘం 2 వ మహాసభలో రైతులందరూ పాల్గొని భవిష్యత్తులో కౌలు రైతుల సమస్యల కోసం పోరాటాలకు రూప కల్పన చేయుదురని అన్నారు.ఈ మహా సభలో రైతులందరూ పాల్గొని జయ ప్రదం చేయుదురని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి, కెకె. కొట్టాల మద్దిలేటి, శాలిమయ్య, దేవరాజు, సుబ్బారెడ్డి, మల్లయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఒక్కరోజే 15024 నూతన గృహములకు గృహప్రవేశ కార్యక్రమం: జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



నూజివీడు/ఏలూరు, నవంబర్, 12 నంది ప్రతిక: రాష్ట్రంలో 3 లక్షల నిరుపేదల నూతన గృహప్రవేశాలలో 'మన ఇల్లు - మన గౌరవం' కార్యక్రమంలోగా భాగంగా ఏలూరు జిల్లాలో నూజివీడు నియోజకవర్గంలోని నూజివీడు పట్టణం 25వ వార్డ్ గాంధీ నగర్ లోని లబ్ధిదారు తురకా అంకమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బుధవారం పాల్గొన్నారు. గృహ ప్రవేశం అనంతరం కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశ పూజలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారు దంపతులకు నూతన వస్త్రములను కలెక్టర్ అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఒక్కరోజే 3 లక్షల నిరుపేదల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహిస్తున్నది, దీనిలో భాగంగా జిల్లాలో బుధవారం ఒక్కరోజే 15,024 నూతన గృహములకు గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ప్రతీ నియోజకవర్గంలోను గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కొత్తగా గృహములు మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రములు కూడా అందించే కార్యక్రమము ఈ సభలలో జరుగుతుందన్నారు. . క్రొత్తగా ఇండ్లు మంజూరు కొరకు లబ్దిదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సంబంధిత గ్రామ సచివాలయముల నందు జరుపబడుచున్నదని కలెక్టర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ రామినేని త్రివేణి దుర్గ, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, మునిసిపల్ కమీషనర్ పేరయ్య, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ, స్థానిక కౌన్సిలర్ పాదం సీతాదేవి, తహసీల్దార్, పట్టాన ప్రముఖులు జగదీశ్, గోళ్ళ దుర్గాదేవి, పాదం సత్యనారాయణ, కృష్ణకుమారి, కామేష్, ప్రభృతులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించే వైద్యులు, సిబ్బంది ని సస్పెండ్ చేస్తా

- **వైద్య సేవల్లో అలసత్వం వద్దు, ప్రసూతి, లేబర్ వార్డులలో సిసి కెమెరాలతో పటిష్ట నిఘా**
- **నూజివీడు ఏరియాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**
- **ప్రతీ వార్డును, ప్రతీ వైద్య విభాగాన్ని తనిఖీ చేసి, రోగులను ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్**
- **వైద్యులు, సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోకపోతే కఠిన చర్యలు తప్పవు - కలెక్టర్ హెచ్చరిక**



నూజివీడు/ ఏలూరు,చీఫ్ బ్యూరో నవంబర్, 12 :నంది ప్రతిక నిరుపేదల వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించే వైద్యులు, వైద్య సిబ్బందిని సస్పెండ్ చేస్తానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రతీ వార్డు, ప్రతీ వైద్య విభాగం ను పరిశీలించి, రోగులను ఆసుపత్రిలో సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఓ. పి . విభాగంలో రోగులకు సక్రమంగా వైద్య సేవలందించక పోవడం, ఆసుపత్రిలో అపారిశుద్ధ్యం, సిసి కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం, రోగుల రద్దీని నియంత్రించకపోవడం, ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బంది నిర్లక్ష్యం వంటి వాటిని పరిశీలించి ఆసుపత్రిలో సేవలు పర్యవేక్షించే వైద్యాధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ప్రభుత్వ ఆశయాల మేరకు వైద్య సిబ్బంది పనిచేయాలని, సుదూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు స్వాంతన చేకూరే విధంగా వైద్యులు చికిత్స అందించాలని, రోగులు ఎక్కువ సమయం వేచిఉండకుండా త్వరితగతిన చికిత్స అందించాలన్నారు. రోగులపట్ల సేవలోపం, విధుల పట్ల నిర్లప్తత ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తాను ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా వైద్య సిబ్బంది సేవాలోపం గుర్తిస్తే వెంటనే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానన్నారు. ప్రసూతి, లేబర్ వార్డులలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో గడువు తీరిన మందులను, బయో మెడికల్ వెస్ట్ ను నిర్దేశించిన ప్రమాణాలతో నిర్మూలించాలన్నారు. ఆసుపత్రిలోని, పరిసరాలలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత లేకపోవడం, ఓ. పి . నమోదు, ఎక్స్ రే, స్కానింగ్ విభాగాల వద్ద సరైన నియంత్రణ లేకపోవడం, వార్డులలో పరిశుభ్రత లేకపోవడం, వాహనాల పార్కింగ్ సక్రమంగా నిర్వహించకపోవడం, తదితర అంశాలపై ఆసుపత్రి నిర్వహణలో సరైన పర్యవేక్షణ లేకపోవడం, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి ఆర్. ఎం . ఓ ల నుండి వివరణలు తీసుకోవాలని కలెక్టర్ డిసిహెచ్ ఎస్ ని ఆదేశించారు. లిస్టోర్స్ లో వైద్య పరికరాలు, బెడ్స్ నిరుపయోగంగా ఉంచడంపై డిసిహెచ్ఎస్ పై కలెక్టర్ ఆగ్రహం రోగులకు అత్యున్నత వైద్య సేవలందించాలని ఆధునిక వైద్య పరికరాలు, ఆధునిక బెడ్స్ ను ఆసుపత్రికి ప్రభుత్వం సమకూరుస్తే వాటిని వినియోగించకుండా స్టోర్స్ లో నిరుపయోగంగా ఉంచడంపై కలెక్టర్ వెట్రిసెల్వి డిసిహెచ్ ఎస్ డా. పాల్ సతీష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ పద్మజ లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిని మళ్ళీ తనిఖీ చేస్తానని అప్పటికీ వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిసిహెచ్ ఎస్ డా పాల్ సతీష్, ఆసుపత్రి ఆర్.ఎం. ఓ శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబెర్ కామేష్, తహసీల్దారు, ప్రభృతులు పాల్గొన్నారు.

# కొట్టాలచెరువు గూడెం దీర్ఘకాలిక భూసమస్య పరిష్కారం దిశగా చర్యలు

**రీసర్వేకు పూర్తి సహకారం అందించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల బ్యూరో/ఆత్మకూరు, నవంబర్ 12(నంది పత్రిక):– జిల్లాలోని కొట్టాలచెరువు గూడెంలో దాదాపు నలభై సంవత్సరాలుగా పరిష్కారం కాని భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం కొట్టాలచెరువు గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ గూడెం ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, తహసీల్దార్ రత్నరాధిక, హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాహొజిల్లా కలెక్టర్హొజి. రాజకుమారి మాట్లాడుతూహొ కొట్టాలచెరువు గూడెంలో భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకుహొరీసర్వే బృందాలను ఏర్పాటు చేసి సర్వే ప్రక్రియ వేగవంతం చేస్తున్నామన్నారు. గూడెంలో ఉన్న దీర్ఘకాలిక భూవివాదాలను సమూలంగా పరిష్కరించేందుకు జిల్లా పరిపాలన కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందన్నారు. ఈ క్రమంలో రీసర్వే బృందాలను నియమించామని సర్వే ప్రక్రియలో గిరిజనులు పూర్తి సహకారం అందించాలన్నారు. గతంలో రీసర్వే పూర్తి చేయడానికి ఆరు నెలల సమయం పట్టేదని, కానీ ప్రస్తుతం ఆధునిక సాంకేతికతను వినియోగించి మూడు నెలల వ్యవధిలోనే సర్వే పూర్తి చేయగలుగుతున్నామన్నారు. సర్వే అనంతరం తుది ఆర్.ఓ.ఆర్ ఉత్తర్వులు జారీ కాగానే లబ్ధిదారుల పేర్లతో రికార్డులు నమోదు అవుతాయన్నారు. తద్వారా అడంగల్, 1–బి, పాస్‌బుక్, రాజముద్ర పత్రాలు అందుతాయని కలెక్టర్ తెలిపారు.హొ రికార్డులో పేరు నమోదు కావడం వలన రైతులు ఈ–క్రాప్ బుకింగ్, పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ వంటి పథకాల లబ్ధిని సులభంగా పొందగలుగుతారన్నారు. ప్రస్తుతం రికార్డుల్లో పేర్లు లేని రైతులు కూడా నష్టపోకుండా చూసుకుంటున్నామన్నారు. అయితే రికార్డుల్లో పేరు నమోదు అయితే మరింత ఆర్థిక లబ్ధి పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. కొట్టాలచెరువు గ్రామంలోని 393.78 ఎకరాల భూమిని త్వరితగతిన రీసర్వే పూర్తి చేసి లబ్ధిదారుల పేర్లలో నమోదు చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద పంట పొలాలకు రహదారులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 56 మంది చెంచు కుటుంబాలకు గృహ పత్రాలను పంపిణీ చేసి గృహప్రవేశాలు నిర్వహించారు. పట్టాలు పొందిన భూములను ఇతరులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యేహొహొబుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ హొకొట్టాలచెరువు గూడెంలో దాదాపు నాలుగు దశాబ్దాలుగా పరిష్కారం కాని భూసమస్యలపై జిల్లా కలెక్టర్ చొరవ చూపి పునరావాసం, భూ హక్కుల పత్రాలు అందించే దిశగా కృషి చేస్తున్నారన్నారు. ఈ రీసర్వే ద్వారా గిరిజనులకు శాశ్వత హక్కులు లభిస్తాయని అన్నారు. అలాగే పెచ్చరుగు గూడెం నుంచి వచ్చిన గిరిజనులకు సాగు చేసుకునే భూములు కల్పించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

# నంద్యాల ఐఎంఏ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

- **అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ కె.శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ**
- **మహిళా వైద్య విభాగం అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మాధవి, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ**
- **అకాడమిక్ విభాగం ఎ.ఎమ్.ఎస్. అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మల్లీశ్వరి,డాక్టర్ లలిత, కోశాధికారిగా డాక్టర్ శశి కిరణ్**
- **ఐఎంఏ ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు చేయాలి: డాక్టర్ రవి కృష్ణ**




నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 12 ( నంది పత్రిక ) భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం రాత్రి మధు మణి సమావేశ భవనంలో ఘనంగా నిర్వహించారు.ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ పనిల్ అధ్యక్ష కార్యదర్శులుగా నంద్యాల ఐఎంఏ ద్వారా చేసిన 146 కార్యక్రమాలను మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా డాక్టర్ మధుసూదనరావు వివరించారు. నంద్యాల ఐఎంఏ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ కె.శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, కోశాధికారిగా డాక్టర్ హరితల తో పాటు మిగిలిన కార్యవర్గంతో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మాధవి డాక్టర్ సునీత డాక్టర్ శైలజలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులతో డాక్టర్ మధుసూదనరావు ప్రమాణస్వీకారం చేయించారు. నంద్యాల ఐఎంఏ అకాడమిక్ విభాగం ఏ.ఎం.ఎస్. అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి డాక్టర్ లలిత కోశాధికారి డాక్టర్ శశి కిరణ్ లతో పాటు కార్యవర్గ సభ్యులతో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి ప్రమాణం చేయించారు. 38 మంది వివిధ పదవీ బాధ్యతలను నంద్యాల ఐఎంఏ లో, 32 మంది మహిళా వైద్య విభాగం బాధ్యతలను, 15 మంది ఏఎంఎస్ విభాగ బాధ్యతలను ఈ సందర్భంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు, నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలకు నంద్యాల ఐ.ఎం.ఏ.కు రాష్ట్రంలో మంచి గుర్తింపు ఉన్నదని, ఆ పేరు నిలబెట్టుకునేలా నంద్యాల ఐఎంఏ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని, ఐక్యతతో అసోసియేషన్ ను బలోపేతం చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఐఎంఏ లో నూతన సభ్యులను చేర్చుకుని బలోపేతం చేస్తామని, రాష్ట్రంలో నంద్యాల ఐఏఎస్ ఉన్న ప్రతిష్టను ఇనుమడింప చేస్తామని ప్రకటించారు. మహిళా వైద్య విభాగ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మాధవి డాక్టర్ సునీత డాక్టర్ శైలజలు మాట్లాడుతూ తమ మహిళా వైద్య విభాగం ద్వారా విస్తృతంగా వైద్య ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను ప్రజలలో నిర్వహిస్తామని, వైద్య శిబిరాలను నిర్వహించి సేవలు కొనసాగిస్తామని అన్నారు. నంద్యాల ఐఎంఏ అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ (ఏ.ఎం.ఎస్.) విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి డాక్టర్ లలిత తమ విభాగం ద్వారా నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలను నిర్వహించి వైద్యులకు ఆధునిక వైద్య విధానాలపై అవగాహన కల్పించి తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. తదుపరి నంద్యాల గత రెండు సంవత్సరాల కాలంలో వివిధ పదవులలో బాధ్యతలు నిర్వహించిన వైద్యులను నూతన కార్యవర్గం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర పిపిడబ్ల్యూ స్కీం వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వినోద్,డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ వసుధ, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ విజయబాబు, డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ , అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు

జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాలలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

# జిల్లాలో పిఎంఏవై 1.0 కింద 6,600 గృహ నిర్మాణాలు పూర్తి

**– జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆకువీడు మండలం కుప్పనపూడిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**– అర్హులైన లబ్ధిదారులు గృహాల మంజూరుకు నవంబర్ నెలాఖరు వరకు దరఖాస్తు చేసుకోవచ్చు**

**– నవంబర్ 30లోపు ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తులు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశంలు**



**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

ఆకివీడుచీఫ్ బ్యూరో: నవంబర్ 12,నంది పత్రిక అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల సాకారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అర్హులైన లబ్ధిదారులు పిఎంఏవై 2.0 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.నేడు రాష్ట్రవ్యాప్తంగా నూతన గృహప్రవేశాలను రాష్ట్ర ముఖ్యమంత్రిచే నిర్వహించిన సందర్భంగా, ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలం కుప్పనపూడి గ్రామం తాళ్లకోడు లేఔట్ లో జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొని, నూతన గృహప్రవేశాల లబ్ధిదారులకు ఇంటి తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు ఇల్లు లేని పేద వారికి ఇల్లు మంజూరు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నదన్నారు. గృహ నిర్మాణాల కొరకు నవంబర్ 30 వరకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అర్హులైన లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో పిఎంఏవై 1.0 కింద ఇప్పటి వరకు పూర్తి అయిన 6,600 గృహాలకు గృహ ప్రవేశ కార్యక్రమం పూర్తి చేసుకోవడం జరిగిందని, నేడు 100 ఇళ్ల గృహప్రవేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇంకా ఇల్లు లేని వారిని పి ఎం ఏ వై 2.0 ద్వారా గుర్తించి 595 గృహాలు మంజూరు ఉత్తర్వులు అందజేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో హౌసింగ్ శాఖ ద్వారా ఇల్లు లేని అర్హులను గుర్తించి దరఖాస్తులు చేయించే కార్యక్రమం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవారికి ఇల్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపుతున్నాయన్నారు. ఇళ్ల మంజూరు కొరకు గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా నవంబర్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయడం ద్వారా వారికి వారసత్వ ఆస్తి ఏర్పడుతుందని, తద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, డిఈ పి.శివరామరాజు, ఏఈలు కె.నాగేంద్ర, ఎమ్.ఎస్ అభితేజ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కె.శ్రీనివాసరావు, కుప్పనపూడి గ్రామ సర్పంచ్ ముత్యాల అనురాధ, ఇంచార్జి తహసిల్దార్ ఫరూక్, ఆకివీడు ఎక్స్ ఏఎంసీ చైర్మన్ మోతుపల్లి ప్రసాద్, ఉండి నియోజకవర్గం జెఎస్పి ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, ఎంపీపీ కటారి జయలక్ష్మి, ఎంపీటీసీ బంటుమిల్లి పుణ్యవతి, నగర పంచాయతీ చైర్మన్ జె.హైమావతి, ఏఎంసీ చైర్మన్ బొల్లా వెంకట్రావు, టిడిపి నాయకులు మద్దిశెట్టి త్రిమూర్తులు, బిజెపి నాయకులు కట్ రెడ్డి ఏడుకొండలు, కూటమి నాయకులు జన్ను గోపిరాజు, బండి కొండ, వెలగపల్లి అప్పులు, కోపల్లి సాయిబాబు, అల్లాడి బాలాజీ, ఎంవీఎస్ నాగమణి, పిల్లా బాబులు, గంధం ఉమా, ముత్యాల శివయ్య, గృహ నిర్మాణ శాఖ డిఈ, ఏఈలు, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేనివిధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి ..

**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



తణుకు చీఫ్ బ్యూరో నవంబర్ 12 నంది పత్రిక తణుకు నియోజకవర్గంలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి కోతలు ప్రారంభం అయినందున ధాన్యము కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాటుతో సిద్ధంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం తణుకు మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయిలో తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2025-26 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై రెవిన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులుతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎంతమేర వరి కోతలు ప్రారంభమయ్యాయి, ఎన్ని మెట్రిక్ టన్నులు వచ్చింది, ఆర్ ఎస్ కే ల ద్వారా ఎంత ధాన్యము సేకరణ జరిగిందని ఆరా తీశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ఏ ప్రొక్యూర్మెంట్ సెంటరు కు ఎన్ని సంచులు అవసరమో ముందుగానే ఆలోచన చేసి స్టాక్ నిల్వ ఉంచాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు కావలసిన గన్ని బ్యాగులు ఆయా రైతు సేవా కేంద్రాలకు సంబంధించి మిల్లర్స్ ద్వారా సేకరించి 50 శాతం అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణా చేసే వాహనములు సిద్ధము చేయాలని అన్నారు. మిల్లులు వద్ద హమాలీలు సిద్ధంగా ఉండి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యము దిగుమతి చేయాలని అన్నారు. తేమశాతం తెలిపే పరికరాలు కాలిబ్రేషన్ చేయాలన్నారు. మిల్లర్లతో బ్యాంక్ గ్యారంటీలు చేయాలన్నారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసిన వాహనములు కాకుండా ఇంకా అవసరమైన వాహనములు రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులును ఆదేశించారు. ప్రతి ఆర్ ఎస్ కే వద్ద సిబ్బంది విధులు నిర్వహణలో ఎటువంటి సమయంలోనైనా రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు. రైతులు అడిగే సలహాలకు జవాబుదారితనంగా ఉండాలని అన్నారు. నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దిగ్విజయంగా జరగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. విజయలక్ష్మి రైస్ మిల్లును ఆకస్మికంగా సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం తణుకు మండలం తేతలి గ్రామంలో విజయలక్ష్మి రైస్ మిల్లును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైస్ మిల్లులో రికార్డులను, ట్రక్ షీట్లను పరిశీలించారు. రైస్ మిల్లులోను, రైతు సేవా కేంద్రంలోనూ తేమశాతం తెలిపే పరికరాలను తేడాలను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అప్పుడే మిల్లు వద్ద ధాన్యం కొనుగోలుకు సంబంధించి ట్రాక్టర్ ట్రక్కులో ఎగుమతి చేస్తున్న గోనెసంచుల నాణ్యతను ఆయన పరిశీలించారు. ట్రాన్స్ పోర్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ ఎండి ఇబ్రహీం, జిల్లా సహకార శాఖ అధికారి కె.మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి కె ఎస్ ఎం డి కృష్ణారావు, ఎంవిఐ శ్రీనివాసరావు, తహసిల్దార్లు అశోక్ వర్మ, సుందర్ రాజు, వంశి, మండల వ్యవసాయ అధికారులు కె.రాజేంద్రప్రసాద్, రాజేష్, రాఘవేందర్ రావు, ఎం.ఎల్.వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ , వాట్సప్ సేవల పై అవగాహన.




కర్నూలు నంది పత్రిక మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు మరియు శక్తి టీం బృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పి ఉపేంద్ర బాబు పర్యవేక్షణలో శక్తి టీం బృందాలు మహిళలకు, బాలికలకు పాఠశాల, కళాశాలలో విద్యార్థినిలకు శక్తి యాప్, సైబర్ నేరాలు , గుడ్ టచ్ %ఓ% బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు.ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి టీం బృందాలు జన సంచారం ఉన్న ప్రాంతాలతో పాటు, పలు పాఠశాలల్లో విద్యార్థులకు డయల్ 112, డయల్ 100,1098, 1930, శక్తి యాప్ , మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. ఎక్కడైనా గంజాయి , డ్రగ్స్, మాదకద్రవ్యాల సేవించడం చూసినా విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. విద్యార్థినులకు గుడ్ టచ్ %ఓ% బ్యాడ్ టచ్ మధ్య తేడా, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు , మహిళలపై జరిగే నేరాల పై మరియు చట్టాల పై అవగాహన కల్పించారు.2025 జనవరి నెల నుండి నవంబర్ 12 వ తేదీ వరకు శక్తి యాప్ ను జిల్లాలో 19,251 మంది డౌన్లోడ్ చేసుకున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రుద్రవరంలో నూతన పక్కా గృహ ప్రవేశాలు



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 12 (నంది పత్రిక): మండల కేంద్రం రుద్రవరంలో బుధవారం నూతన పక్కా గృహాలు కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన రెండు పక్క గృహాలను నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెట్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, హౌసింగ్ డిఇ విజయ్ బాబు, ఎంఈఓ 2 లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖరయ్య, టిడిపి నాయకులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, అల్లడి శేఖర్, కొమ్మలపాటి రాజారావు, బండల శీను, వీఆర్వో సంజీవరెడ్డి, పలువురు అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పడా రిజిస్ట్రేషన్లు త్వరతగతిన పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



భీమవరం: నవంబర్ 12,నంది పత్రిక అప్పడా రిజిస్ట్రేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, అప్పడా రిజిస్ట్రేషన్లు పురోగతిపై ఫిషరీస్, రెవిన్యూ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1.33 లక్షల ఎకరాల ఆక్వా సాగు జరుగుచుండగా దీనిలో 14 వేలు ఎకరాలు కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ పరిధిలో ఉందన్నారు. ఇప్పటివరకు 60 వేలు ఎకరాలు మాత్రమే అప్పడ లో రిజిస్ట్రేషన్లు పూర్తయినవని, మిగిలినవి త్వరగా అప్పడాలోనూ మరియు కోస్టల్ ఆక్వా కల్చర్ అదారిటీలో రిజిస్ట్రేషన్లు తక్షణం చేయాలని మత్స్య శాఖ అధికారులను తహాసిల్దార్లను, ఫిషరీస్ అసిస్టెంట్లను ఆదేశించారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి వీఆర్వోలు ఎన్వోసీలను ఇవ్వవలసి ఉందని అన్నారు. రైతులకు అవసరమైన ఎన్ ఓ సి లను తక్షణం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీఆర్వోలు ను ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో మత్స్య శాఖ జెడి అయ్యా నాగరాజు, ఏడి ఎల్ ఎల్ ఎన్ రాజు, తహసిల్దార్లు ఏ.రాంబాబు, ఐయితం సత్యనారాయణ, మండల మత్స్య శాఖ అధికారి వివేక్, తదితరులు పాల్గొన్నారు.,

# విజయానికి విద్య కీలకం

**– విజయం అంటే కేవలం వ్యక్తిగత లక్ష్యాలను సాధించడం మాత్రమే కాదు,**

**– సమాజానికి ఉపయోగపడాలి**

**– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్**



కర్నూలు, నంది పత్రిక....విజయానికి విద్య కీలకమని, విజయం అంటే కేవలం వ్యక్తిగత లక్ష్యాలను సాధించడం మాత్రమే కాదు, సమాజానికి ఉపయోగపడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు..బుధవారం నగరం లోని ఏ.క్యాంప్ లో ఉన్న మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్ లో మాంటిస్సోరి సంస్థల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమం లో గవర్నర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ మాంటిస్సోరి విద్యా సంస్థల అధినేత స్వర్గీయ కళ్యాణమ్మ అంకిత భావంతో విద్యా రంగం అభివృద్ధి కి కృషి చేశారని, పిల్లల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి వినూత్న బోధనా పద్ధతులను అమలు చేయడంలో మాంటిస్సోరీ విద్యాసంస్థలు కృషి చేశాయని తెలిపారు. పరిశ్రమల శాఖా మంత్రి టిజి భరత్, నంద్యాల ఎంపీ డాక్టర్ బి.శబరి, అనేక మంది రాజకీయ నాయకులు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఐఎఎస్, ఐపిఎస్ అధికారి, వైద్యులు, న్యాయవాదులు, పైలట్లు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు మాంటిస్సోరి విద్యా సంస్థలలో చదువుకున్నారన్న విషయం తెలిసి చాలా సంతోషంగా ఉందన్నారు. విద్య ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు... అసమానతలను తగ్గించడంలో విద్య ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు..విద్య సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుందని, పేదరిక చక్రాన్ని విచ్ఛిన్నం చేస్తుందన్నారు.. బాలికలు, మహిళలు చదువుకున్నప్పుడు వారి కుటుంబాలతో పాటు సమాజం కూడా ప్రయోజనం పొందుతుందన్నారు.. ప్రభుత్వం బాలికల విద్య, లింగ సమానత్వానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం ద్వారా బాలికల విద్య ను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, దీని వల్ల సమాజానికి మేలు కలుగుతుందని గవర్నర్ పేర్కొన్నారు. విద్య బలమైన, ఆరోగ్యకరమైన సృజనాత్మక మరియు అభివృద్ధి చెందిన సమాజాన్ని సృష్టించడానికి ఉపయోగపడే శక్తివంతమైన సాధనం అన్నారు. క్రమశిక్షణ మరియు సమయ నిర్వహణ ద్వారా జీవితంలో విజయం సాధించబడుతుందన్నారు. పాఠశాలలు ఈ లక్షణాలను విద్యార్థులకు చిన్నప్పటి నుండే నేర్పించాలని, విద్యార్థులు సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం లాంటివి నేర్పించాలన్నారు. ఈ నైపుణ్యాలు నేటి వృత్తిపరమైన ప్రపంచంలో చాలా ముఖ్యమైనవి అని గవర్నర్ పేర్కొన్నారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో 50 సంవత్సరాల క్రితమే కీర్తిశేషులు కళ్యాణమ్మ మాంటిస్సోరీ పాఠశాలకు పునాది వేశారన్నారు.. ఇప్పుడు 50 సంవత్సరాల తర్వాత మాంటిస్సోరీ విద్యా సంస్థలు అనేక బ్రాంచ్ లు ప్రారంభించి వేలాది మంది విద్యార్థులకు చదువును నేర్పిస్తున్నారని తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాంటిస్సోరి విద్యాసంస్థలు విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు.. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.




# మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గపు నిర్ణయం.

**మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ ఉపసంహరించే వరకు ఉ ద్యమం ఆగదు.**

**డాక్టర్ సుధీర్ దారా**

**వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త.**



నందికొట్కూరు నవంబర్12( నంది పత్రిక) ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పి పి పి విధానం ద్వారా మెడికల్ కళాశాల నిర్వహించాలన్న దుర్మార్గపు ఆలోచనలను ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలని, ఇది చాలా దుర్మార్గపు చర్యని దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రైవేటీకరణను ఉపసంహరించుకున్నంత వరకు ఉద్యమం ఆగదని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ ధారా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర పార్టీ కమిటీ పిలుపు మరియు వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుదీర్ దారా ఆధ్వర్యంలో పటేల్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మరియు ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ భాగస్వామ్యాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరుతూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుదీర్ దారా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలో ప్రజావ్యతిరేకత తీవ్రంగా వచ్చిందని, ప్రజాప్రతినిధుల ధనార్జన్య ధ్యేయంగా ముందుకెళ్తున్నారని, ప్రజల సంక్షేమ విద్యాల సంక్షేమం కోసం ఆలోచించే వారే కరువయ్యారని కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నాడు వైసిపి పాలనలో ఎనిమిది వేల కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, 3000 కోట్ల ఖర్చు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏడు మెడికల్ కళాశాలలో పూర్తిచేసి, ఐదు మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మిగిలినవి కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయని, ఇలాంటి కార్యక్రమాలతో జగన్ పాలనలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను అందించాలన్న మంచి ఉద్దేశంతో ముందుకెళ్లామని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలోకి వచ్చాక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పి పిపి విధానం ద్వారా ప్రైవేటీకరణ భాగస్వామి చేయడం చాలా దుర్మార్గపు చర్యని దీని తీవ్రంగా ఖండించడం జరుగుతుందని వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికి కనీసం 5000 కోట్లు ఖర్చు చేయలేని సీఎం డిప్యూటీ సీఎంలు ప్రైవేటీకరణకు పూనుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాన్ని విరమించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మెంబర్స్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పుల్యాల నాగిరెడ్డి, మరియు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుజ్జుల రమేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి కాటం వెంకటరమణ, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు జబ్బార్, పట్టణ అధ్యక్షులు మన్సూర్, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్కెట్ రాజు, శాతనకోట సర్పంచ్ జనార్దన్ గౌడ్, జూపాడు బంగ్లా మండల నాయకులు నాగార్జున, రాష్ట్ర విద్యార్థి యువజన నాయకులు మాధురి గౌడ్, జిల్లా అధ్యక్షులు సురేష్, 80 బన్నూరు సహకార సొసైటీ వై.వి రమణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ఉస్మాన్, రైతు సంఘం నాయకులు బాబు, పట్టణ యూత్ అధ్యక్షులు లడ్డు, వివిధ మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

**– చదవడం మాకిష్టం వి లవ్ రీడింగ్..**




వెలుగోడు నవంబర్ 12 (నంది పత్రిక): "చదవటం మాకిష్టం ,వి లవ్ రీడింగ్" నినాదంతో వెలుగోడు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిణి యన్.వి. సుమలత మాట్లాడుతూ, "గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి పునాది. పుస్తక పఠనాన్ని అలవర్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు.వారోత్సవాల సందర్భంగా ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 14 నవంబర్ (శుక్రవారం): బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవం ఘనంగా జరగనుంది. 15 నవంబర్ (శనివారం): పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు, పుస్తక పఠన ప్రాముఖ్యతపై చర్చలు. 16 నవంబర్ (ఆదివారం): గ్రంథాలయ ఉద్యమ పితామహులు శ్రీ యస్.ఆర్. రంగనాథన్, కీ.శే. పాతూరి నాగభూషణం, అయంకి వెంకట రమణయ్య ఇతరులను స్మరించనున్నారు.నవంబర్ 17 (సోమవారం): స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య పోరాటంపై ప్రముఖుల ప్రసంగాలు. 18 నవంబర్ (మంగళవారం): విద్యార్థుల కోసం చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ మరియు క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. 19 నవంబర్ (బుధవారం): మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారతపై ప్రత్యేక చర్చా కార్యక్రమం. 20 నవంబర్ (గురువారం): అక్షరాస్యత దినోత్సవం , డిజిటల్ లైబ్రరీల వినియోగం , స్వీయ పఠనంపై అవగాహన కార్యక్రమాలతో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు జరుగుతున్నాయి.గ్రంథాలయాధికారిణి సుమలత విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ ఈ వారోత్సవాల్లో పాల్గొని "పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి" అంటూ ఆహ్వానించారు.

# పాఠశాల భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పార్థసారథి



ఆదోని ప్రతినిధి, నవంబర్ 12, నంది న్యూస్:ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు భీమ్ రెడ్డి కాలనీలో ఉర్దూ మీడియం పాఠశాల నూతన నిర్మాణము కొరకు ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి భూమి చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే అయిన తరువాత భీమ్ రెడ్డి కాలనీలోని ముస్లిం మైనార్టీ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున వచ్చి నన్ను కలిసి భీమ్ రెడ్డి కాలనీలో ముస్లిం మైనారిటీలు ఎక్కువ కుటుంబాలు ఉన్నాయని మా పిల్లలు చదువుకోవడానికి ఉర్దూ మీడియం పాఠశాల లేదని వెంటనే మా పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఉర్దూ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని, అందువల్ల సంభంధిత అధికారులతో మాట్లాడి మున్సిపల్ కమిషనర్ ద్వారా స్థలం కేటాయించడమే కాకుండా సర్వశిక్షా అభియాన్ ద్వారా 13లక్షల రూపాయలు మంజూరు చేయించి ఈరోజు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు.ఈ స్కూల్ ఏర్పాటు విషయంలో ఈకాలనీ ముస్లిం మైనారిటీలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పలుమార్లు అధికారులను కలిసి స్కూల్ ఏర్పాటు విషయంలో తోడ్పాటును అందించిన కౌన్సిలర్ లలితమ్మ ను కూడా అభినందనలు తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంఈఓ శ్రీనివాసుల, బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, సౌత్ జోన్ బిజెపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, జనరల్ సెక్రటరీ పగడాల కిరణ్,పూలరఘు, ఏఈ ఖాజా మొయినుద్దీన్, కాలనీ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారరి..

# మామనే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు కు ప్రజలెంత

**టీడీపీ ఇంచార్జికి ధమ్ము ఉంటే ప్రైవేటీకరణను ఆపాలి**

**నన్ను విమర్శించే స్థాయి టిడిపి ఇంచార్జికి లేదు**

**జగన్ ను ఓడించడానికి కూటమితో చుట్టుముట్టారు**

**పేదలకు ఉచిత వైద్యానికి చంద్రబాబు వ్యతిరేకం**

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ**

**మద్యం దందా లాగే మెడికల్ దందాకు తెర**

**రానున్న వైసిపి ప్రభుత్వంలో ప్రైవేటీకరణను రద్దు చేస్తాం**

**మెడికల్ కాలేజీల కాంట్రాక్టర్ లు నష్టపోకండి**

**మ్మెల్యే వై బాలనాగిరెడ్డి**



మంత్రాలయం , న్యూస్ :- ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే జగన్మోహన్ రెడ్డి సంకల్పానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యతిరేకంగా మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి విమర్శించారు. బుధవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానిక అబోడే హెూటల్ నుంచి వైసిపి జన సైన్యంతో తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కె. రమాదేవికి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం దందా చేస్తూ దోచుకుంటున్నారని మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి కాంట్రాక్టర్లు పేద మధ్య తరగతి ప్రజలను దోచుకునేందుకు అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. కూతురను ఇచ్చిన మామనే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు ప్రజలెంతా అంటూ ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో వైసీపీ ని ఓడించడానికి కూటమితో చుట్టుముట్టినా ఒక్కడై జగన్మోహన్ రెడ్డి పోరాడారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలే మా కుటుంబానికి అండ అని వారి వల్లే నేను 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచాననే విషయం మరచి టిడిపి ఇంచార్జ్ బిసిలందరూ తమ సోదరులని చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. ఇంచార్జీకి ధమ్ము ధైర్యం ఉంటే మీ ముఖ్యమంత్రికి చెప్పి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకునే విధంగా సూచించాలని హితవు పలికారు. నన్ను విమర్శించే స్థాయి టిడిపి ఇంచార్జీకి లేదని మా చెట్టు నీడలో పెరిగిన విషయం మరవద్దని సూచించారు. మెడికల్ కాలేజీలను కాంట్రాక్టర్లు కూడా ఒక సారి ఆలోచించాలని రానున్న వైసిపి ప్రభుత్వం రావడం ఖాయమని అప్పుడు ప్రైవేటీకరణను జగన్మోహన్ రెడ్డి రద్దు చేయడం ఖాయమని మీరు నష్ట పోవడం ఖాయమని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మా వైసిపి సర్పంచులకు ఎంపిటిసిలకు సూచించడం జరిగిందని ఎంపిపి నిధులతో అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు తెలిపారు. అసత్య ఆరోపణలు మానుకోవాలని టిడిపి ఇన్చార్జికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పురుషోత్తం రెడ్డి నాలుగు మండలాల అధ్యక్షులు జి భీమారెడ్డి బెట్టన్న గౌడ్ రామ్మోహన్ నాయుడు దేశాయ్ ప్రహ్లాద జ్యోషి మండల కోసిగి మండల ఇన్చార్జి మురళీ మోహన్ రెడ్డి మండల ఇన్చార్జి విశ్వనాథ్ రెడ్డి డాక్టర్ విభాగం అధ్యక్షులు ధశరధరెడ్డి గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య బూదూరు మల్లికార్జున రెడ్డి విద్యార్థి విభాగం నాయకుడు మెహబూబ్ ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి.

**– ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్.**



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 12 (నంది పత్రిక): ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్ అన్నారు. బుధవారం ఆలమూరు గ్రామపంచాయతీకి మంజూరైన నూతన ట్రాక్టర్ ను సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో స్వచ్ఛ భారత్ పథకం కింద మంజూరైన కొత్త ట్రాక్టర్ తో ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజు తడి చెత్త పొడి చెత్త ను పారిశుద్ధ కార్మికులు సేకరిస్తారన్నారు. ఈ చెత్తను గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రంలో నిల్వ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా బుట్ట లో నింపి పారిశుధ్య కార్మికులు కాలనీకి వచ్చిన సమయంలో ట్రాక్టర్లో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాములేటి, నాయకులు పాణ్యం నాగేష్, జయరాముడు, పత్తి బ్రహ్మయ్య, బాచేపల్లి వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ, రహీం, మాజీ ఎంపీటీసీ ఖాదర్ హుస్సేన్, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రప్ప పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి




కర్నూలు నంది పత్రిక...... కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (కేజీబీవీ) రాష్ట్ర సంచాలకుడు డి. దేవానంద్ రెడ్డి జిల్లాలోని 26 కేజీబీవీల ప్రిన్సిపాళ్లతో మంగళవారం వర్చువల్ స్టూడియో, కర్నూలు నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు "విజయపథం" కార్యక్రమాన్ని జూలై 15 నుండి ప్రారంభించామని, దాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రిన్సిపాళ్లపై ఉందని పేర్కొన్నారు. గతంలో పరీక్షల ముందు మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహించేవారని, అయితే ఈసారి ప్రారంభం నుంచే రోజువారీ పరీక్షలు, ఉదయం స్టడీ అవర్స్ వంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక పాఠ్యాంశాలు బోధించాలి, పాఠశాలల్లో విద్యార్థులకు నిరంతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. భోజనం వండేటప్పుడు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే అన్ని పాఠశాలల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మరియు అదనపు పథక సమన్వయ కర్త ఎ.పి.సమగ్ర శిక్ష , కర్నూలు ఎస్. సామ్యుల్ పాల్, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి యం. మేరి స్నేహలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం : మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 12 ( నంది పత్రిక ) నంద్యాల... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పేదలందరికీ ఇళ్ల నిర్మాణ పథకం కింద ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని . పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తూ, రాష్ట్రంలో కోట్లాది మంది పేదలకు గూడు కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు ఈ రోజు పేదల సొంతింటి కల సాకారమవుతున్న పండుగ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటిస్తుందని. ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అందులో భాగంగానే నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో సొంతింటి కలను నెరవేర్చుకున్న మారెళ్ళ వైష్ణవి (లబ్దిదారుని పేరు) భర్త పేరు మారెళ్ళ ఆదినారాయణ వారి ఇంటిని ఈరోజు అధికారులతో కలిసి మంత్రివర్యులు ఫరూక్ ప్రారంభించడం జరిగింది. అనంతరం నూతన గృహప్రవేశం చేసినందుకు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మారెళ్ళ వైష్ణవి, మారెళ్ళ ఆదినారాయణ కు నూతన వస్త్రములు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత 16 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,85,557 గృహాలను పూర్తి చేయడం జరిగిందని ఇందులో ముఖ్యమంత్రి చొరవతో చేపట్టిన నిర్మాణాలు, %ూహీూ్, దీూజ, ౖావీజీవీ% పథకాల కింద పూర్తైనవి ఉన్నాయన్నారు . గత 16 నెలల్లో దాదాపు 3 లక్షల ఇళ్ల పూర్తి చేసి పేదలకు తాళాలు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఆగిపోయి ఉన్న ఒక్క ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారని . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చొరవతో ఇళ్ల నిర్మాణంలో వేగం పెరిగిందని. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు ప్రభుత్వం వేడుకకు సిద్ధమవుతోందని తెలిపారు.

**పూర్వ పాలకుల వైఫల్యాలు – ప్రస్తుత ప్రభుత్వం చొరవ**

గత టీడీపీ ప్రభుత్వంలో (2014-19)లో పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు పట్టణాల్లో 1.5, గ్రామాలలో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిస్తే దాన్ని సెంటుకే కుదించి పేదల ద్రోహిగా జగన్ రెడ్డి నిలిపోయాడని. 2014-19లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను పూర్తి చేసి పేదలకు అందిస్తే జగన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటం తప్పించి పేదలకు గృహాలను పూర్తి చేసి ఇచ్చింది లేదని పైగా %చీు=% రూరల్ హౌసింగ్ లబ్ధిదారులకు రూ.920 కోట్ల బకాయిలా చెల్లించకుండా నిలిపివేశాదని అన్నారు. "ఇళ్లు కాదు, ఊళ్లే నిర్మిస్తాం" అని చెప్పి రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ ఏవి కల్పించకుండానే పెండింగ్ లోనే ఉన్న ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి వైసీపీ నాయకులు చేతులు దులుపుకున్నారని. నేడు కూటమి ప్రభుత్వం ఇళ్లతో పాటు రోడ్లు, నీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అందిస్తుందని. గత వైసీపీ ప్రభుత్వం పేదల కలలకు తాళం వేస్తే , కూటమి ప్రభుత్వం ఆ తాళం తెరిచి గౌరవంగా ఇల్లు ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రూలర్ ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీఓ సుగుణ శ్రీ , డిప్యూటీ ఎంపీడీఓ నాగజ్యోతి, హౌసింగ్ డిఈ విజయ బాబు , చాపిరేవుల గ్రామ టిడిపి నాయకులు భూపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి , సుబ్బారెడ్డి, సర్పంచ్ రాజు, సంజన , సుబ్బరాయుడు, మునిస్వామి, రాజశేఖర్, బిజ్జల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మొక్కజొన్న రైతులకు మద్దతు ధర ప్రకటించాలని సిపిఎం ధర్నా రాస్తారోకో.

**– స్తంభించిపోయిన ట్రాఫిక్.**

**– పట్టు సడలని సిపిఎం నేతలు.. అధికారుల హామీతో ధర్నా విరమణ**



నందికొట్కూరు నవంబర్12( నంది పత్రిక ) మొక్కజొన్న రైతులను ప్రభుత్వ మద్దతు ధర 2400 తో కొనుగోలు చేసి, నష్టపోయిన రైతులను ఎకరాకు 50 వేల నష్టపరిహారంతో చెల్లించి ఆదుకోవాలని, అదేవిధంగా బ్యాంక్ రుణాలను రుణమాఫీ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ రాజశేఖర్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలో పటేల్ సెంటర్ నందు మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు తారేష్ అధ్యక్షతన ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్నికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు హాజరై పాల్గొన్నారు. మద్దతు ధర 2400 తో పాటు, నష్టపోయిన రైతుకు నష్టపరిహారం 50000, బ్యాంకు రుణాలను రుణమాఫీ, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్లతో నినాదాలు చేస్తూ పటేల్ సెంటర్లో సిపిఎం నేతలు నాయకులు హోరెత్తించారు. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ట్రాఫిక్ స్తంభించిపోయిందని, పోలీస్ అధికారులు విన్నవించిన పట్టు వదలకుండా వ్యవసాయ అధికారులు వచ్చి హామీ ఇచ్చేవరకు విరమించేది లేదు అని తెగేసి చెప్పడంతో ధర్నా కాస్త ఆందోళనకరంగా మారింది. ఆందోళనలో సిపిఎం నాయకులు రహదారిపై బస్సుకు అడ్డంగా పండుకొని నిరసన తెలపడంతో పోలీసుల ద్వారా సమాచారం తెలుసుకున్న అధికారులు ఏ డి ఏ గిరీష్ మరియు ఏవో షేక్షావలి ధర్నా కార్యక్రమం వద్దకు చేరుకొని సిపిఎం నేతలు వినతి పత్రాన్ని అందజేసిన అనంతరం మొక్కజొన్న రైతుల నష్టాలు కష్టాలు వివరిస్తూ నష్టపరిహారంతో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు విన్నవించారు. అనంతరం అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమానికి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు డీ స్వామన్న, ఫకీర్ సాహెబ్, గోపాలకృష్ణ, ఎస్ బాలయ్య, కె ఈశ్వరమ్మ, రంగమ్మ, ఎం కర్ణ, కొంగర, ఎస్ ఉస్మాన్ భాష, శ్రీ నాగన్న, జయరాన్ని, ఉషనమ్మ, బీరమ్మ, లక్ష్మన్న త్యాగరాజు, రైతులు ఎల్లం నాయుడు అయ్యన్న శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగరంలో నాగుపాము కలకలం



మహానంది నవంబర్ 12 (నంది పత్రిక):- మహానంది మండలం శ్రీనగరం గ్రామంలో ఓ ఇంటిలో నాగుపాము కలకలం సృష్టించింది.గ్రామంలోని మహానంది ఇంటిలో నాగుపాము కనబడడంతో వారు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే మహానంది అయ్యన్న నగర్ కు చెందిన స్నేక్ క్యాచర్ మోహన్ కు సమాచారం అందించారు. అతను గ్రామానికి చేరుకొని చాకచక్యంగా నాగుపాము పట్టుకొని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలేశారు.

# చెంచు మహిళలకు స్వయం ఉపాధి మార్గం జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ ప్రారంభం..

**– శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం..**





వెలుగోడు, నవంబర్ 12 (నంది పత్రిక): సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (పి.వి.టి.జి, చెంచు)శ్రీశైలం ఆధ్వర్యంలో "పరిరక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమం (సి.సి.డి.పి)"లో భాగంగా గిరిజన మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు "జ్యూట్ బ్యాగుల తయారీ" శిక్షణా కార్యక్రమం . ఈ సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా. వెలుగోడు ఉనికి చెంచుగూడెం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐటీడీ అధికారి, డీఆర్డీఏ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, చెంచు మహిళల స్వయం సహాయక సంఘాల సభ్యులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,"చెంచు గిరిజనులు నిజాయితీగా, కష్టపడి జీవించే ప్రజలు. వారు మెరుగైన జీవన ప్రమాణాలు సాధించాలి, వారి పిల్లల భవిష్యత్తు బాగుండాలని ప్రభుత్వం నిరంతరంగా కొనసాగుతుంది. కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గిరిజన కుటుంబాన్ని స్వయం ఉపాధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తోంది. మీరు కూడా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని మీ జీవితాన్ని మారుస్తారని నమ్ముతున్నాను," అన్నారు.ఎమ్మెల్యే గత ముఖ్యమంత్రులు ఎన్.టి.రామారావు , చంద్రబాబు నాయుడు పాలనలో చెంచు గిరిజనుల కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్మరించుకున్నారు."ఆ కాలంలో ప్రారంభమైన పథకాలు, ఇళ్ల నిర్మాణాలు, ప్రోత్సాహకాలు ఇవన్నీ నేటి అభివృద్ధికి పునాది. స్వయం ఉపాధి పొందే దిశగా మరింత బలమైన అడుగులు వేస్తోంది," అని అన్నారు.మరింతగా ఆయన మాట్లాడుతూ "ఈ 30 రోజుల శిక్షణలో జ్యూట్ బ్యాగులు తయారు చేయడం, వాటి డిజైన్లు, మార్కెటింగ్ పద్ధతులు నేర్పించడం. శిక్షణ పూర్తయ్యాక అవసరమైన యంత్రాలు, మెటీరియల్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. మీరు సక్రమంగా పని చేస్తే, డీఆర్డీఏ ద్వారా రుణ సదుపాయం కూడా కల్పిస్తాం. సకాలంలో తిరిగి చెల్లించే సంఘాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సహాయం అందుతుంది," అని హామీ ఇచ్చారు. తదుపరి మాట్లాడుతూ,"శ్రీశైలంలో త్వరలోనే చెంచు మహిళలకు అనుకూలంగా షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకానుంది. కూడా కల్పిస్తాం. మీరు ఆసక్తిగా, క్రమశిక్షణతో ఈ శిక్షణలో పాల్గొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలి," అని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, మండల సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, మండల అధ్యక్షుడు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, మైనార్టీ నాయకులు హిదాయత్ ఖాన్, మాజీ ఎంపిటిసి డాక్టర్ జాకీర్ హుస్సేన్, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, సయ్యద్, నాగేశ్వరరావు, వీరభద్రుడు, జనసేన మండల అధ్యక్షులు శాలు భాష, బిజెపి మండల అధ్యక్షులు పోతుల రాజశేఖర్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లి సరేంద్ర, మండ్ల శంకర్ రెడ్డి, ఐటిడిఎ పి.ఓ శివప్రసాద్, డి.ఆర్.డి.ఏ పి.డి శ్రీధర్ రెడ్డి, ఐటిడిఎ ఏ.పి.ఓ కేజీ నాయక్, హౌసింగ్ ఏ.ఈ శ్రీను, మీసేవ ఇంతియాజ్, ఆసిఫ్, రఫీ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సుస్థిర, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించిన అధికారులు.

**– నందికొట్కూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం.**




నందికొట్కూరు నవంబర్ 12( నంది పత్రిక ) నందికొట్కూరు పట్టణ సమీపంలో బుధవారం రైతుల పంట పొలాల్లో పొలంబడి క్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి షేక్షావలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరీష్ హాజరై రైతులు ఆరోగ్యకరమైన వ్యవసాయ పంటలతో మంచి దిగుబడి పొందటానికి పాటించాల్సిన సేంద్రియ సుస్థిర వ్యవసాయ పద్ధతులపై ఆయన రైతులకు అవగాహన కల్పించారు. నేటి కాలంలో రైతన్నల అధిక దిగుబడి ఆలోచనలో పడి, విచక్షణ రహితంగా, ఎరువులను పిచికారి మందులను వాడడంతో దిగుబడి పోతుందని, తగిన మోతాదులోని ఎరువులను వాడాలని వారికి అవగాహన కల్పించారు. సుస్థిర మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేసినట్లయితే, ఆరోగ్యకరమైన పంటతో పాటు మంచి దిగుబడి పొందటానికి రైతులకు అవకాశం ఉంటుందని ఆయన చర్చించారు. అధిక మోతాదులో ఎరువులు రసాయనాలు వాడడం వల్ల పంటలో అవశేషాలు ఎక్కువై జంతు జీవజాతులకు హాని కలిగిస్తాయని, వాటిని తగ్గించి సేంద్రియ వ్యవసాయం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతి సంఘం నాయకులు పుల్లారెడ్డి, రమణారెడ్డి మరియు రైతులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎలక్ట్రికల్ స్కూటి షో రూమ్ ను ప్రారంభించిన మాజీ మంత్రి బుగ్గన.



బేతంచెర్ల నవంబర్ 12 ( నంది పత్రిక ). బేతంచర్ల పట్టణంలో పాత బస్టాండులో శేష సాయి కాంప్లెక్స్ నందు, వైసిపి పట్టణ కన్వీనర్ జాకీర్ హుస్సేన్ నూతన ఎలక్ట్రిక్ స్కూటీ షోరూంను ఏర్పాటు చేశారు. బుధవారం నూతన ఎలక్ట్రిక్ స్కూటీ షోరూమ్ ను రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం స్కూటీని నడిపారు. కార్యక్రమంలోఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతి చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, మండల వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, వైసిపి నాయకులు గూని నాగరాజు, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ బీరవోలు నాగేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామచంద్రుడు, మండల కన్వీనర్ కుంచ తిరుమలేశ్వర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, కౌన్సిలర్ ఇబ్రహీం, సలీం, ఖాజా,సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ, గొరుమాను కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు గొర్లగుట్ట వెంకి రెడ్డి, చలపతి రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు, బుగ్గన రామకృష్ణారెడ్డి, అల్తాఫ్, మల్దిరెడ్డి, వలి భాష, సిరగారి శీను, చిన్నఎద్దులన్న, అడపాల తిరుమలేష్, గూని నాగేశ్వరరావు, బ్రహ్మనాయుడు, రాఘవేంద్ర రెడ్డి, ధరణి, చిరంజీవి, చింటూ,రామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మైదుకూరులో గళం ఎత్తిన వైఎస్సార్సీపీ శ్రేణులు



మైదుకూరు, నవంబర్ 12 (నంది పత్రిక): రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మైదుకూరు నియోజకవర్గంలో ప్రజా ఉద్యమ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శెట్టిపల్లి రఘురాం రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది. బ్రహ్మంగారిమఠం మండలం నుంచి పార్టీ మండల అధ్యక్షుడు రత్నకుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, పలుగురాళ్లపల్లె ఉపసర్పంచ్ బ్రహ్మరెడ్డి దుగ్గిరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, కార్మిక శాఖ నియోజకవర్గ అధ్యక్షుడు మొరతోటి ఆలివర్, నాయకులు జోగయ్య, శివారెడ్డి, గురుమూర్తి, శేషరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ నాయకుల పిలుపు మేరకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ప్రభుత్వ వైద్య విద్యను పేదలకు అందుబాటులో ఉంచడమే వైఎస్ జగన్ లక్ష్యం. ప్రైవేటీకరణ పథకాలను ఏ విధంగానూ అంగీకరించబోమని" స్పష్టం చేశారు.

## ప్రైవేటీకరణపై ఉవ్వెత్తున ఎగిసిన నిరసన

**– కామినేనిపల్లెలో సర్పంచ్ మెరువ చిన్న నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో కందం తొక్కిన వైసీపీ**



శిరివెళ్ల :-(నంది పత్రిక) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయంలో భాగమైన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై శిరివెళ్ల మండలం కామినేని పల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం ఉవెత్తున ఎగిసింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆళ్లగడ్డ నియోజకవర్గ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో . జరిగిన ప్రజా ఉద్యమంలో బారి సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరువ చిన్న నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్య కళాశాలలను, వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు పీత మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చేస్తున్నదని అన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీకి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు గంగుల నాని గారు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేశారని అందులో పాల్గొనడం జరిగిందని అన్నారు.జ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన వెనక్కి తీసుకోవాలని, వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు చేయని విధంగా ఏకంగా 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రానికి తీసుకు వచ్చారని సర్పంచ్ మెరువ చిన్న నరసింహ రెడ్డి పేర్కొన్నారు. పేదవారికి మెడికల్ విద్య అందకుండా చేయాలని కూటమి ప్రభుత్వం కక్ష గట్టారని విమర్శించారు. ఇది ప్రజల ప్రభుత్వమా లేక ప్రైవేట్ ప్రభుత్వమా అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేరువ సుబ్బారెడ్డి, నాగేశ్వర రెడ్డి,ఈశ్వర్ చిన్న పుల్లయ్య, కమ్మ సూరి, తదితరులతో పాటు సుమారు 200 మంది వైసీపీ నేతలు కార్యకర్తలు సర్పంచ్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

# బేతంచర్ల మండలంలో వ్యక్తి దారుణ హత్య కు గురయ్యాడు.



బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మహబూబ్ బాషా(40 సం.లు)హత్యకు గురయ్యారు.పూర్తి వివరాల్లోకి వెళ్తే బుధవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు మహాబూబ్ బాష ఇంటికి వెళ్లి, మహబూబ్ భాషను హత్య చేశారు. విషయం తెలుసుకున్న సీఐ వెంకటేశ్వరరావు,ఎస్సై రమేష్ బాబు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎవరితోనైనా తగాదాలు ఉన్నాయా?. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వివరాలను సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపడుతున్నామని సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

## చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసమే ప్రైవేట్ పరం

**– మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం**

**– ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ భారీ నిరసన ర్యాలీ కూటమి ప్రభుత్వానికి ప్రజా ఆరోగ్యాల పట్ల విద్య పట్ల చిత్తశుద్ధిలేదు**

**– మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**



ఆళ్లగడ్డ ప్రతినిధినవంబర్ 12,నంది పత్రిక రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను స్థాపించి జాతికి అంకితం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయానికి తూట్లు పొడుస్తూ వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు అప్పగించే విధానాన్ని అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి, ఆళ్లగడ్డ వైసీపీ పరిశీలకులు బుడ్డా శేషారెడ్డి తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం ఆళ్లగడ్డ వైయస్ఆర్ సీపీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల సర్కిల్ వరకు మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజక వర్గం వైసీపీ పరిశీలకులు బుడ్డా శేషారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి లు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ యువతకు ఆశాదీపమైన మెడికల్ కాలేజీలను సీఎం చంద్రబాబు నాయుడు తమ స్వప్రయోజనాలకోసం తన మిత్రులకు, బినామీలకు ధారాదత్తం చేయాలని చూస్తున్నా రన్నారు. చంద్రబాబు పేద ప్రజల సంక్షేమం కన్నా కార్పొరేట్ ప్రయోజనాలే ముఖ్యమంటున్నారు,ప్రజలకు మోసపు హామీలు, మోసపు మాటలు చెప్పి చంద్ర బాబు నాయుడు అధికారంలోకి వచ్చారన్నారు. అధికారం వచ్చాక ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసి డబ్బే ప్రధానంగా వ్యవహరిస్తున్నా రన్నారు. మెడికల్ కాలేజీలను పీ4 విధాన నిర్ణయానికి స్వస్తి పలికి ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. అలానిర్వహించని పక్షం లో వైయస్ఆర్ సీపీ నేతృత్వంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గంధం రాఘవరెడ్డి,రాష్ట్ర వైకాపా మైనార్టీ నాయకులు షేక్ బాబులాల్, కర్ర గిరిజా రెడ్డి,కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహా రెడ్డి, యాదవాడ నరసింహా రెడ్డి, నాగేశ్వరరావు, మండలాల ఎంపీపీలు రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, మండల జోన్ అధ్యక్షులు, యువకులు, మహిళలు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైయస్ఆర్ సీపీ శ్రేణులు, గంగుల అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హలుకూరు హాట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ పాలసీతల కేంద్రం వద్ద ధర్నా



మడకశిర నంది పత్రిక న్యూస్ నవంబర్ 12: మడకశిర నియోజకవర్గ పరిధిలోని అమలాపురం మండల పరిధిలోని హలుకూరు గ్రామంలో ఉన్న హట్సన్ ఆ గ్రూప్ ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పాలసీతల కేంద్రం నందు బాధిత బొలెరో పాల వాహన నిర్వాహకులు ఉన్నపలంగా విధుల్లోకి రావద్దంటూ హుకుం జారీ చేశారని, అప్పుచేసి 11 లక్షల వరకు వాహనం మీద అప్పు పాలయామని ఆ అప్పులు తీర్చాలంటే మా బొలెరో వాహనాలను కంపెనీ వాళ్లు పాల బండ్లుగా తీసుకొని మాకు న్యాయం చేయాలంటూ పాలసీ తల కేంద్రం ముందు పాల బండ్లను అడ్డంపెట్టి ధర్నా కార్యక్రమం చేపట్టారు. అంతలోనే పాలసీతల కేంద్ర నిర్వాహకులు 100 కాల్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి స్థానిక ఎస్సై ఇషాక్ బాషా తన సిబ్బందితో చేరుకొని పరిశీలించారు. అనంతరం ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవలసిందిగా సూచించే అక్కడి నుంచి వాళ్లను విరమింప చేశారు. అనంతరం బాధిత గురుపాద, సురేష్ లు మాకు కంపెనీలో వాహనాలను వినియోగ కార్యక్రమంలో పాయింట్లు ఎక్కువ చేసి, పాల క్యాన్లు పరిమితికి మించి లోడు వేయాలని బిల్లులు చెల్లించకుండా మేము చెప్పినట్లు వింటేనే మా పనుల పెట్టుకుంటాం లేకపోతే మీ ఇష్టం అంటూ హుకుం జారీ చేసి నాకు ఇబ్బంది కలుగజేస్తున్నారని, మీరు ఎన్ని చెప్పిన అన్ని కిలోమీటర్లు మేము తిరుగుతాము కానీ మాకు ఇప్పుడుస్తున్న 11 రూపాయలు తో కలిపి ఇంకో రూపాయి ఎక్కువ చేయాలని అడగడంతో మా బండ్లను రావద్దు అంటూ మాపై లేనిపోని ఆరోపణలు చేసి పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కంపెనీవారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో నని స్థానిక హలుకూరు గ్రామస్తులు ఎక్కువమంది హాజరు కావడంతో ఆ ఘటన స్థలంలో చర్చించుకున్నారు.

## కైప రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు భారీగా తరలి వెళ్ళిన వైసిపి శ్రేణులు

**– వ్యతిరేకంగా జరిగిన ర్యాలీలో కదం తొక్కిన వైఎస్ఆర్ సీపీ శ్రేణులు...**



సిరివెళ్ల(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని జీనే పల్లె గ్రామంలో వైసీపీ యువనేత కైప రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఆళ్లగడ్డలో జరిగే భారీ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కైపా రఘునాథరెడ్డి మాట్లాడుతూ 17 మెడికల్ కాలేజీలను సాధించి జాతికి అంకితం చేసిన నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయానికి తూట్లు పొడుస్తూ వాటిని తమ బినామీలకు కట్టబెట్టే కూటమి ప్రభుత్వం చేస్తున్నదని కైప రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగే భారీ ర్యాలీకి విద్యార్థులు,యువత, వైయస్ఆర్ సీపీ నాయకులు, మహిళలు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గంగుల నాని గారు నిర్వహించిన నిరసన ర్యాలీ లో అధిక జనం పాల్గొనడం విశేషం అని అన్నారు. ఈ కార్యక్రమంలోవైయస్ఆర్ సీపీ నాయకులు ,విద్యార్థులు, యువకులు,మహిళలు ,వైయస్ఆర్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## నేడు గుడిబండ లో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ

**–హాజరవుతున్న రాజకీయ ప్రముఖులు**



మడకశిర నంది పత్రిక న్యూస్ నవంబర్ 12: మడకశిర నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండల కేంద్రంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వాల్మీకి సంఘం మండల అధ్యక్షులు కరుణాకర్, ఉపాధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శి నరేష్ లు ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ స్వస్తిశ్రీ విష్వావ్ వసనామ సం" శాలివాహన శకం కార్తీక మాసం కృష్ణపక్షం నవమి నాడు గురువారం ఈనెల 13న గుడిబండ మండల కేంద్రంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ మహోత్సవం జరుగుతుందని వాల్మీకి కుల బాంధవులచే విగ్రహావిష్కరణ జరుగుతుందని వారు తెలిపారు. అలానే నేడు బుధవారం కృష్ణ పక్షం నవమి నాడు నిన్నటి రోజు ఏడు గంటల నుండి గంగా పూజ నవగ్రహ పూజ కలశ స్థాపన జరుగుతాయని కావున వైదిక చారత్వమున జరుగులాన గ్రామ పెద్దలు మరియు వాల్మీకి కులస్తులు ప్రేరణతో నిశ్చయించిన కార్యక్రమం పూర్తయింది. కావున గ్రామస్తులు మరియు మన వాల్మీకి సోదర సోదరీమణులందరూ సకాలమునకు విచ్చేసి తీర్థ ప్రసాదములను సేకరించి స్వామివారి కృప కార్డు కటాక్షమునకు పాత్రులు కాగలరని వారు కోరారు. అనంతరం ముఖ్యంగా ఈ కార్యక్రమానికి విచ్చేయు ముఖ్య అతిథులు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి, వైకాపా మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, వాల్మీకి సంఘం అధ్యక్షులు చింతపండు మోహన్, సర్పంచ్ కరుణాకర్ గౌడ్, వ్యవసాయ సహకార సంఘం గుడిబండ అధ్యక్షులు మదన కుంటప్ప, వైద్యశాల కమిటీ చైర్మన్ శివకుమార్, ఎంపీటీసీ శశిధర్, జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, వైకాపా మండల కన్వీనర్ ఎంజార్ గౌడ, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నాగరాజు, శ్రీ సిద్దేశ్వర మెడికల్స్ లోకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శశి భూషణ్ హాజరవుతున్నట్లు వాల్మీకి విగ్రహావిష్కరణ నిర్వాహకులు అధ్యక్షులు కరుణాకర్, ఉపాధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శి నరేష్ లు తెలిపారు.

## హిందూ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ.



సిరివెళ్ల(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో గల శివాలయంలో నవంబర్ 16వ తేదీన జరగబోయే హిందూ సమ్మేళనం కు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు, స్థానిక గ్రామ హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు మాట్లాడుతూ ' హిందూ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం హిందూ ఐకమత్యాన్ని బలపరచడం, సనాతన సంస్కృతి పరిరక్షణ, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం నింపడం" అని వివరించారు. తదుపరి, సమ్మేళనం విజయవంతం కావడానికి గ్రామంలోని ప్రతి హిందూ బంధువు చురుకైన పాత్ర పోషించాలని, కమిటీల వారీగా బాధ్యతలు స్వీకరించి, పరస్పర సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజల అంగీకారంతో సమావేశం సఫలమైంది. అనంతరం హిందూ సమ్మేళనం కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**– మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల బ్యూరో, నవంబర్ 12(నంది పత్రిక):– ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పేదలందరికీ ఇళ్ల నిర్మాణ పథకం కింద ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని . పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తూ, రాష్ట్రంలో కోట్లాది మంది పేదలకు గూడు కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం పేదల సొంతింటి కల సాకారమవుతున్న పండుగ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటిస్తుందని. ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అందులో భాగంగానే నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో సొంతింటి కలను నెరవేర్చుకున్న మారెళ్ళ వైష్ణవి (లబ్దిదారుని పేరు) భర్త పేరు మారెళ్ళ ఆదినారాయణ వారి ఇంటిని ఈరోజు అధికారులతో కలిసి మంత్రివర్యులు ఫరూక్ ప్రారంభించడం జరిగింది. అనంతరం నూతన గృహప్రవేశం చేసినందుకు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మారెళ్ళ వైష్ణవి, మారెళ్ళ ఆదినారాయణ కు నూతన వస్త్రములు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత 16 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,85,557 గృహాలను పూర్తి చేయడం జరిగిందని ఇందులో ముఖ్యమంత్రి చొరవతో చేపట్టిన నిర్మాణాలు, పి ఎం ఏ వై, బి ఎల్ సీ, పీఎంజేమ్ పథకాల కింద పూర్తైనవి ఉన్నాయన్నారు . గత 16 నెలల్లో దాదాపు 3 లక్షల ఇళ్ల పూర్తి చేసి పేదలకు తాళాలు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఆగిపోయి ఉన్న ఒక్క ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారని . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చొరవతో ఇళ్ల నిర్మాణంలో వేగం పెరిగిందని. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు ప్రభుత్వం వేడుకకు సిద్ధమవుతోందని తెలిపారు.

**పూర్వ పాలకుల వైఫల్యాలు – ప్రస్తుత ప్రభుత్వం చొరవ**

గత టీడీపీ ప్రభుత్వంలో (2014–19)లో పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు పట్టణాల్లో 1.5, గ్రామాలలో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిస్తే దాన్ని సెంటుకే కుదించి పేదల ద్రోహిగా జగన్ రెడ్డి నిలిచిపోయాడని. 2014–19లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను పూర్తి చేసి పేదలకు అందిస్తే జగన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటం తప్పించి పేదలకు గృహాలను పూర్తి చేసి ఇచ్చింది లేదని పైగా ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ లబ్ధిదారులకు రూ.920 కోట్ల బకాయిలా చెల్లించకుండా నిలిపివేశాడని అన్నారు. "ఇళ్లు కాదు, ఊళ్లే నిర్మిస్తాం" అని చెప్పి రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ ఏవి కల్పించకుండానే పెండింగ్ లోనే ఉన్న ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి వైసీపీ నాయకులు చేతులు దులుపుకున్నారని. నేడు కూటమి ప్రభుత్వం ఇళ్లతో పాటు రోడ్లు, నీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అందిస్తుందని. గత వైసీపీ ప్రభుత్వం పేదల కలలకు తాళం వేస్తే , కూటమి ప్రభుత్వం ఆ తాళం తెరిచి గౌరవంగా ఇల్లు ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రూలర్ ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీఓ సుగుణ శ్రీ , డిప్యూటీ ఎంపీడీఓ నాగజ్యోతి, హౌసింగ్ డిఈ విజయ బాబు , చాపిరేవుల గ్రామ టిడిపి నాయకులు భూపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి , సుబ్బారెడ్డి, సర్పంచ్ రాజు, సంజన , సుబ్బరాయుడు, మునిస్వామి, రాజశేఖర్, బిజ్జల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గంగుల ఆదేశాల మేరకు బోయిల కుంట్ల నుండి బైక్ ర్యాలీతో ఆళ్లగడ్డకు బయలుదేరిన గ్రామ సర్పంచ్ జింకల నాగన్న,





సిరివెళ్ల(నంది పత్రిక) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు మాజీ శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రరెడ్డి ఆదేశాల మేరకు బోయిలకుంట్ల గ్రామ సర్పంచ్ జింకల నాగన్న, మాజీ సొసైటీ చైర్మన్ జింకల శివలింగం, ఆలయ మాజి చైర్మన్ నారాయణ మరియు వైసీపీ శ్రేణులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీతో వెళ్లారు . ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ జింకల నాగన్న మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకర ణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ తో ఆళ్లగడ్డ వెళ్ళామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నందవరం చౌడేశ్వరి అమ్మవారి హుండీ లెక్కింపు బనగానపల్లె



నవంబర్ 12నందిపత్రిక నందవరం చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం 12-11-2025 న హుండీ కౌంటింగ్ నిర్వహించారు.ఈ హుండీ లెక్కింపు 29-04-2025 నుండి 12-11-2025వరకు లెక్కించగా వచ్చిన మొత్తం 52,10,466/- రూపాయలు వచ్చినది.హుండీల ద్వారా వచ్చిన బంగారు వస్తువులు తూకం 44గ్రాముల 510 మిల్లి గ్రాములు, వెండి వస్తువులు 1 కెజి 710 గ్రాములు లభించాయి.ఇందులో అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి . శ్రీనివాస రెడ్డి , దేవాదాయ శాఖ తనిఖీ అధికారి హరిశ్చంద్ర రెడ్డి , పి. రామసేతు నాగార్జున రెడ్డి మరియు ఆలయ సిబ్బంది, నందవరం గ్రామీణ బ్యాంక్ క్యాషియర్లు జి. రామ లింగేశ్వరుడు మరియు జి. హుస్సేన్ బాబు మరియు నంద్యాల బాలాజీ సేవ సమితి సంఘం వారు పాల్గొన్నారు.

## టేకూరులో దర్శిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా



పోరుమామిళ్ల, నవంబర్ 12 ( నంది పత్రిక): పోరుమామిళ్ల మండలం టేకూరు గ్రామానికి చెందిన సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి తమ్ముని కుమారుడు దర్శిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, వారి సతీమణి తులసమ్మ, ఎమ్మెల్యే డా. సుధమ్మ, మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే కాశినాయన మండలం పార్టీ మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, మాజీ ఆప్కాస్ డైరెక్టర్ డా. కళ్యాణ్ చక్రవర్తి, డి ఎ డి ఎల్ చైర్మన్ మాధవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రచార విభాగం సెక్రటరీ పెసల గణేష్, రఘు రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణ రెడ్డి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. దర్శిత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ నాయకులు, ప్రజలు ఆప్యాయంగా పాల్గొన్నారు.

## గవర్నర్ కి తన కుమారుడిని పరిచయం చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు నంది పత్రిక..రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తన కుమారుడిని పరిచయం చేశాడు... నగరంలోని ఏ.క్యాంపులో గల మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్ లో నిర్వహించిన మాంటిస్సోరి గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కి గవర్నర్ హాజరయ్యారు..ఈ కార్యక్రమంలో తన కుమారుడు కార్తీక్ తో కలిసి ఎంపీ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా తన కుమారుడు కార్తీక్ ను గవర్నర్ కు పరిచయం చేయగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు..

## సేవా కార్యక్రమాల్లో కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు.




నెల్లూరు నవంబర్ 12నంది పత్రిక : కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు, వాలంటీర్లు ఎన్ ఎస్ ఎస్ జాతీయ సేవా పథకంలో భాగంగా నెల్లూరు జిల్లా..టి పి గూడూరు మండలం వరిగొండ గ్రామంలో ఈ నెల 5 వ తేదీ నుంచి 12 వరకు వారం రోజులు పాటు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడమైనది.ఇందులో భాగంగా మొక్కలు నాటడం.. వాటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం అలాగే ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించి.. ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కలిగించారు.పరిసరాల శుభ్రత గురించి ప్రజలకు వివరించి.. వైద్య శిబిరం నిర్వహించి.. గ్రామస్తులకు ఉచిత రక్త పరీక్షలు జరిపి.. మందులు పంపిణీ చేశారు.శిబిరం చివరి రోజున.. గ్రామస్తులకు నిత్యావసర వస్తువులు దుప్పట్లు పంపిణీ చేసి.. సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ సుధారాణి గారు,ఎన్ ఎస్ ఎస్ పి ఓ శ్రీహరి , షావలి, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహానంది ఆలయానికి భద్రత కరువు.




నంద్యాల ప్రతినిధి నవంబర్ 12 (నంది పత్రిక):– రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది ఆలయానికి భద్రత కరువైంది.ప్రతినిత్యం విఐపి లు వీఐపీల తాకిడి మహానంది క్షేత్రములో ఉంటుంది. మరోవైపు పలు పర్వదినాల్లో భక్తుల సంఖ్య విపరీతంగా ఉండడంతో పాటు క్షేత్రంలోని ప్రధాన కోనేరుల యందు పుణ్యస్నానాలు ఆచరించే వారి సంఖ్య కూడా అధికంగానే ఉంటుంది. కానీ విఐపి లకు వీవీఐపీలకు ప్రత్యేక భద్రత ఏర్పాటు చేస్తున్న సామాన్య భక్తులకు మాత్రం భద్రత గాలిలో దీపంగా మారిందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రస్తుతం మహానంది క్షేత్రంలో 3 షిఫ్టుల్లో ముగ్గురు హెూంగార్డులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. గతంలో 8 నుండి 9 మంది హెూంగార్డులు వివిధ షిఫ్టుల్లో పనిచేసేవారు. ఉదయం4, మధ్యాహ్నం3, రాత్రి షిఫ్టుల్లో ఒకరు లేదా ఇద్దరు విధులు నిర్వహించేవారు. కానీ భద్రతా కారణాలను పక్కనపెట్టి గతంలో క్షేత్రానికి భారంగా మారుతున్నారని హెూంగార్డుల సంఖ్య తగ్గించారని ఆరోపణలు వస్తున్నాయి. వీటికి తోడు పోలీస్ ఉన్నత అధికారులు కూడా సరిపడ హెూంగార్డుల సంఖ్య తక్కువగా ఉందని కారణం చేత మీన వేషాలు వేస్తూ కాలం వెలదీస్తున్నట్లు సమాచారం. మహానంది ఆలయ అధికారులు ఆలయ భద్రత కోసం హెూంగార్డుల సంఖ్య పెంచాలని పలుసార్లు విన్నవించిన జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం ఒక్కొక్క షిఫ్టులో ఒక్కొక్క హెూంగార్డును మాత్రమే నియమించడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో లేదా దేశంలో ఏదో ప్రాంతంలో ఉగ్ర కార్యకలాపాలు జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేసే అధికారులు అనంతరం పట్టించుకోవడంలేదని విమర్శలు వినవస్తున్నాయి. మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు క్షేత్రంలో భద్రత కరువైందని ప్రధానంగా విమర్శలు వినవస్తున్న దేవాదాయ మరియు పోలీస్ ఉన్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సమాచారం. మహానంది దేవస్థానం అధికారులు ఆలయానికి భద్రత దృష్ట్యా హెూంగార్డుల సంఖ్య పెంచాలని పోలీస్ శాఖను కోరిన స్పందన లేదని తెలుస్తుంది.

# వీధి కుక్కల నివారణలో ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళాలి..

**– మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న**



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 12 ( నంది పత్రిక ) లిసుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రభుత్వ మీ,ప్రైవేట్ వివిధ శాఖలు,ఆర్టీసి రైల్వే స్టేషన్,ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలు,పాఠశాలలో విద్యార్థులను వీధి కుక్కల ద్వారా రక్షించుకోవడానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు వీధి కుక్కలు కాటుతో ప్రజలు,విద్యార్థులను కాపాడేందుకు పలు అంశాలను, సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ఆ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఈరోజు పురపాలక సంఘం కార్యాలయంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు,శాఖలతో పాటు, వివిధ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో,పాఠశాలలకు సంబంధించిన ప్రతినిధులతో పాటు శానిటేషన్ అధికారులు,పశుసంవర్ధక శాఖ డాక్టర్ ఎస్.సి. వెంకట సుబ్బారెడ్డి సాయి సంపాలకులు తోపాటు మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇదివరకు కొన్ని రాష్ట్రాల నుండి కుక్కల ద్వారా ప్రజలను రక్షించాలని పలు రాష్ట్రాల నుండి సుప్రీంకోర్టును ఆశ్రయించి ప్రజలు కోరినటువంటి నేపథ్యంలో సుప్రీంకోర్టు సుదీర్ఘ చర్చల అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రాలలో జంతు ప్రేమికులను దృష్టిలో ఉంచుకొని కుక్కల ద్వారా ప్రజలపై జరుగుతున్న దాడులను ఏ విధంగా రూపుమాపాలి వాటిని ఏ విధంగా సంరక్షిస్తూ ఎలాంటి కార్యక్రమాల ద్వారా వీధి కుక్కల దాడుల నుండి ప్రజలు రక్షించే కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వీధి కుక్కల దాడులలో ప్రజల ప్రాణాలు పోతున్నందువల్ల, వీధి కుక్కల దాడులలో చాలామంది రాబిస్ బారిన పడి ప్రాణాంతక రాబిస్ వ్యాధులతో జీవితాంతం బాధపడుతున్నారని ఈ నేపథ్యంలో వీధి కుక్కలను పట్టుకుని పోయి వాటి శస్త్ర చికిత్స అందులో భాగంగా యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్ ఏవైతే ఉన్నాయో ప్రైన్ ఆన్ కంట్రోల్స్,ఎ.బి.సి ఆపరేషన్స్, ఎ.ఆర్.వి కి సంబంధించిన విషయాలను ఏ విధంగా అమలు చేయాలో అనేటువంటి అంశాలను సుప్రీంకోర్టు సుదీర్ఘ చర్చల అనంతరం ఇచ్చిన ఆదేశాలను విడతలవారీగా అమలుపరచే విధంగా వాటిపై ఎలాంటి చర్యలు చేపట్టాలి విషయాలపై మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న చర్చించి వాటిపై ఏ విధంగా పురపాలక సంఘం సహకారాలను అందించేందుకు పురపాలక సంఘం నుండి సిద్ధంగా ఉన్నామని తమకు అందరూ కూడా సహకరించాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న. వీధి కుక్కలు పోషణ వీధి కుక్కలు వాటిని పాఠశాల ప్రాంగణాల్లోకి లేకుండా చూసుకోవడం అంటే మిగిలిన కూరలు అన్నము ఫుడ్ ఐటమ్స్ వారి పాఠశాల ప్రాంగణంలో లేకుండా చేసుకోవడం వారు ఒక నోడల్ అధికారిని నియమించుకొని పురపాలక సంఘ తో సమన్వయం చేసుకొని నిరంతరం మున్సిపాలిటీ వారు కూడా పాఠశాలలను తనిఖీ చేస్తూ సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు వీధి కుక్కలు పశువులపై నిరంతరం నిబంధనలు పాటించాలని రెండు వారాల లోపల వాటి ప్రహరీ గోడలు లేదా మెస్సులు వేయించుకొని వీధి కుక్కలు పాఠశాల ప్రాంగణంలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది.

# నేడు బసవన్నపల్లిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం చేయండి

**-పంచాయతీ కన్వీనర్ శివకుమార్**



అమరాపురం నంది పత్రిక న్యూస్ నవంబర్ 12: బసవనపల్లి గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సీనియర్ నాయకులకు అనుబంధ విభాగపు అధ్యక్షులు ఉపాధ్యక్షులకు కమిటీ సభ్యులకు పంచాయితీ కన్వీనర్ శివకుమార్ పిలుపునిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం పై వ్యతిరేకిస్తూ బసవనపల్లి గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరాలక్కప్ప మరియు రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు హలుకూర్ కాంత్రాజ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ మండల కన్వీనర్ త్రిలోక్ మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బీసీ సెల్ అధ్యక్షులు, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు విచ్చేయుచున్న సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా వైకాపా పంచాయతీ కన్వీనర్ శివకుమార్ తెలిపారురి.

# బీసీ మర్రిగూడెం పంచాయతీలో వైద్య శిబిరం.

**– మందులు పంపిణీ.**



ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 12 ( నంది పత్రిక) ములుగు జిల్లా వెంకటాపురం మండలం బీసీ మరిగూడెం, రంగరాజపురం గ్రామాలలో బుధవారం మండలం లోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిధిలోరంగరాజపురం సబ్ సెంటర్ గ్రామాలలో మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గర్భవతులను మరియు బాలింతలను పరీక్షించడం జరిగింది. అలాగే మధుమేహం., రక్తపోటు వారికి నెలవారి మందులు ఇచ్చి, క్రమం తప్పకుండా వాడాలని ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారం రోజుల నుండి చలి ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. శరీరం నిండా దుస్తులు ధరించాలని, మధుమేహం, గుండెపోటు వంటి వ్యాధులకు తప్పనిసరిగా మందులు వాడాలని తెలిపారు. అవసరమైన కేసును ఎటురు నాగారం రిఫర్ చేయడం జరిగిందన్నారు. గర్భవతులకు, .బాలింతలకు,తల్లులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి అని తెలియపరిచారు.శిబిరంలో మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్,. హెచ్ ఇ ఓ కుప్పిలి కోటిరెడ్డి,స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్ఎం లు మరియు ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలకు విరాళాలు సేకరణ

**– విరాళాలతోపాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ చేసే పోరాటాలలో ప్రజలందరూ పాల్గొనాలని**

**విజ్ఞప్తి: సిపిఐ ములుగు జిల్లా కమిటీ**



ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 12 ( నంది పత్రిక ) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26వ తేదీన జరిగే భారీ బహిరంగ సభ కు,మరియు ఈనెల 20వ తేదీన ములుగులో జరిగే సిపిఐ పార్టీ బస్సు యాత్రకు ప్రజలు వ్యాపారులు, ఉద్యోగులు,కార్మికులు, సబ్బండ వర్గాల ప్రజలు, విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ములుగులో సురేందర్ టీ స్టాల్ వారి నుండి విరాళాలు సేకరణ ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు. కావున ప్రజలందరూ మాకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వ రంగంలో ఉండాలని కోరుకునే పార్టీ, ప్రైవేటు కాంట్రాక్టు విధానాలను వ్యతిరేకించే పార్టీ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రభుత్వ రంగంలో నడవాలని కోరుకునే పార్టీ,,ప్రతి పేద, బడుగు, బలహీన వర్గాల, ప్రజలకు అవసరమైన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ,, కావున ప్రజలందరూ విరాళాలు అందించిసహకరించాలని, సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ విజ్ఞప్తి చేశారు. ఈ విరాళాల కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజన్ పాషా,నాయకులు ముత్యాల రాజు, బండి నరసయ్య, గుంజే శ్రీనివాస్, మామిడి నటరాజ్, బుడిమె సదయ్య, మర్రి స్వామి, తిరుపతి, రాంజీ, ధన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులు తాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న భూములకు పట్టాలి ఇవ్వాలి

**– మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు**



ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 12 ( నంది పత్రిక) ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా మంగపేట మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలో ఆదివాసి గిరిజనులు తాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న భూములు వందల ఎకరాల ఉన్నవి ఇట్టి భూమి రికార్డుకు ఎక్కలేదు ఇట్టి భూమిని సర్వే చేసి రికార్డు చేయాలంటు మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చి వివరించిన మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలలో ఆదివాసి గిరిజనలు ఎండ్ల తరబడి మా తాతలు మా ముత్తాతల నుండి సాగు చేస్తున్న వివిధ రకాల రెవెన్యూ ప్రభుత్వ భూములను సర్వే చేసి అసైన్మెంట్ చేసి రికార్డులు ఎక్కించి మా ఆదివాసి గిరిజనులకు పట్టాలు ఇప్పించ గలరని మంగపేట తాహసిల్దార్ తోట రవీందర్ ను కోరారు ఈ కార్యక్రమంలో మన్య సీమ మండల నాయకులు తోలేం నరసింహారావు, అన్నెబోయిన సమ్మయ్య, ఆక తిరుమల్ రావు, పూనెం రాములు, పెద్దల రాంబాబు, నాలి రాము, మన్య సీమ మండల మహిళ నాయకురాలు, పడిగా సంధ్య తదితరులు పాల్గొన్నారు

# కపాస్ కిసాన్ యాప్ రద్దు చేసి, కనీసమద్దతు ధరలు అమలు చేయాలి.



కేసముద్రం, నవంబర్ 12(నంది పత్రిక): తెలంగాణ రైతు సంఘం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ను బుధవారం సందర్శించిన రైతు సంఘం నాయకులు పత్తి, మొక్కజొన్న ధాన్యం రైతుల తో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మార్తినేని పాపారావులు మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్, స్లాట్ బుక్ చేసుకోవడం తెలియని రైతులు తమ పంటల నమోదు కార్యక్రమం చేయకపోవడం వల్ల, స్లాట్ బుక్ కాకపోవడంతో రైతులు పత్తిని మార్కెట్ కు తీసుకురావడం, సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రమాణాలు, నాణ్యత కలిగిన పత్తిని వ్యాపారస్తులకు రూ.6851 గరిష్ట ధర నుండి రూ.6 వేలకే అమ్ముకొని క్వింటాకు 1200 నుండి 2000 రూపాయలు కోల్పోయి ఎకరాకి 20వేల రూపాయలు నష్టపోతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కపాస్ కిసాన్ యాప్ రద్దుచేసి, ఎకరాకు ఏడు క్వింటాలు అనే నిబంధన తొలగించి, గతంలో నిర్ధారించిన 12 క్వింటాళ్ల పత్తి కొనాలని, క్వింటాకు రూ.1075 మద్దతు ధర చెల్లించాలని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రంకు మార్కెట్ కు తెచ్చిన మొక్కజొన్నలన్నీ కొనాలని, ప్రైవేట్ వ్యాపారులకు రూ.1600 నుంచి 1900 కి అమ్ముతున్నారని, క్వింటాల్ కు 500 నుండి 800వరకు కోల్పోతున్నారు. మక్కలకు క్వింటాకు రూ.3 వేల కనీస మద్దతు ధర చెల్లించాలి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, రూ.500 బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కేసముద్రం మండల అధ్యక్ష కార్యదర్శులు నీరుటి జలంధర్, బొబ్బల యాకూబ్ రెడ్డి, ఇస్లావత్ పతాని, జల్లే జయరాజు, సోమరపు ఎల్లయ్య, చాగంటి కిషన్, బానోత్ రామ్ కోటి, పత్తి, మొక్కజొన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి పై కేసు నమోదు

కొత్తపల్లి –నంది పత్రిక : యువతిని ప్రేమించి మోసం చేసిన ఓ యువకుడు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జయ శేఖర్ బుధవారం రాత్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన డాలు సూర్య అనే యువకుడు కొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వాణి అనే యువతి సంవత్సరం ఆరు నెలల నుండి ప్రేమించుకున్నారని తెలిపారు. సూర్య ఆ యువతిని శారీరకంగా వాడుకొని పెళ్లి చేసుకోవాలని అడిగితే నేను చేసుకోనని మోసం చేయడంతో యువతి పోలీసులను ఆశ్రయించిందని తెలిపారు. యువతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్సై తెలిపారు

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి.

**– జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.**



కేసముద్రం, నవంబర్ 12(నంది పత్రిక): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు కోడిగ్రుడ్ల బిల్లులు, వేతనాలు రాక నెలలు గడుస్తుండడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని, వంట గదులు లేక వర్షాలకు కట్టెలు తడిసి మండకపోవడంతో వచ్చే పొగతో మధ్యాహ్న భోజన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు అన్నారు. బుధవారం కేసముద్రం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో మధ్యాహ్న భోజన కార్మికులు ముఖ్య భూమికి పోషిస్తున్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించి శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు వంటగ్యాస్, కోడిగుడ్లను సరఫరా చేయాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 14 న కేసముద్రం మండల కేంద్రంలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగే సిఐటియు మండల మహాసభను కేసముద్రం, ఇనుగుర్తి మండలాల సిఐటియు అనుబంధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, సుజాత, శ్రీలత, గాడిపెల్లి లలిత, మంగమ్మ, మల్లమ్మ, రేణుక, వినోద తదితరులు పాల్గొన్నారు.

# లోకకవి అందెశ్రీ సాహిత్య లోక ఆణిముత్యం.

- టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్ కితాబు.
- అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు.
- జయ జయహే తెలంగాణ గీత రచయితగా ప్రసిద్ధి.
- అందెశ్రీ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి.



కేసముద్రం, నవంబర్ 12(నంది పత్రిక): ప్రకృతి కవిగా పేరుగాంచిన అందెశ్రీ సాహిత్య లోకంలో ఆణిముత్యమని, అతని మరణం సాహితీ లోకానికి తీరని లోటని, ప్రజలంతా అతని ఆశయ సాధనకై పాటు పడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు నిచ్చారు. బుధవారం మధ్యాహ్నం కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ ఆధ్వర్యంలో అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ 1961 జులై 18న సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో జన్మించిన అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య అని, పేద కుటుంబంలో జన్మించి, నాటి కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో విద్యాభ్యాసం కూడా కొనసాగించలేకపోయారని, అయినప్పటికీ సరస్వతి మాత కటాక్షంతో సాహిత్యాన్ని తన నాలుకపై నాట్యమాడించారని, పేద ప్రజల కష్టాలు, గ్రామీణ సామాజిక రుగ్మతలు, పరిస్థితులను తన సాహిత్యం ద్వారా జనాలకు అందించి వారిని చైతన్య పరచారని గుర్తు చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన అందెశ్రీ, తన సాహిత్యం, పాటల ద్వారా ప్రజలలో ఉద్యమ చైతన్యం రగిల్చి, జనాలను ఉద్యమం వైపు నడిపించి ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడడానికి కారకులయ్యారని ప్రశంసించారు. అందెశ్రీ రాసిన “జయ జయహే తెలంగాణ” అనే పాట తెలంగాణ ఉద్యమంలో కీలకంగా మారిందని, ఇప్పుడు అదే పాట తెలంగాణ రాష్ట్ర గీతంగా గుర్తించబడి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిందన్నారు. “పల్లె నీకు వందనములమ్మో” అనే పాటతో పల్లె గొప్పతనాన్ని, “మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు” పాటతో మనిషిలో అంతరించిపోతున్న మానవత్వం గురించి, “గలగల గజ్జెలబండి” పాటతో కాకతీయుల వైభవాన్ని, “కొమ్మ చెక్కితే బొమ్మరా%ొ%” పాటతో గ్రామీణ దేవతల గురించి ఎంతో అద్భుతంగా వివరించారని కితాబిచ్చారు. చిత్ర సంగీత రంగంలో 2006లో “గంగ” చిత్రం కోసం రాసిన “ఎల్లిపోతున్నావ తల్లి” పాటకు నంది అవార్డు కూడా లభించిందన్నారు. సాహిత్య సేవలగాను కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించిందని, 2025 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయనకు ప్రభుత్వం రూ.కోటి నగదు పురస్కారాన్ని ఇచ్చి అతనిని గౌరవించిందని వివరించారు. చదువు లేకపోయినా, “ప్రకృతి కవి” గా ప్రసిద్ధిగాంచి గ్రామీణ జీవితం, సహజ భావాలతో రాసిన అతని సాహిత్య రచనలు చిరస్మరణీయం. అందెశ్రీ జీవితాన్ని పాఠ్యాంశాలలో పొందుపరిచాలని, ఆయన ఆశయ సాధనకై కృషి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి.

- నాణ్యతతో రాజేపడేది లేదు.
- తేడా వచ్చిన ఉపేక్షించేది లేదు.
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 12 ( నంది పత్రిక )శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.బుదవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేవస్ శ్రీనివాసరాజు గార్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హోటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారం లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం , ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ ప్లాంటేషన్ చేయాలన్నారు కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు. మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు. మేడారం లో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షేడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వదశాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజేపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేవస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ వాళ్ళను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలుసహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనులఅస్తిత్వం,ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు , మరో వారం రోజుల్లో గా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందనివివరించారు.భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లనుదర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేవస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు.




# బిజినెస్



## భారత ఐటీ కంపెనీలకు మంచి రోజులు..




భారత ఐటీ రంగంలో మంచి రోజులొచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సరం 2026 రెండో అర్ధభాగంలో భారతీ ఐటీ కంపెనీలు మెరుగైనా ఫలితాలను నమోదు చేయవచ్చని సెంట్రమ్ రీసర్చ్ నివేదిక అంచనా వేసింది. ఇందులు ప్రధాన కారణం ఏఐ ఆధారిత ప్రాజెక్టులు , మెరుగైన క్లయింట్ భాగస్వామ్యంతో పాటు విచక్షణా వ్యయంలో పెరుగుదల అని తెలిపింది. దీంతో ఇన్నాళ్లు ప్రపంచ వాణిజ్య అనిశ్చితులతో సతమతమవుతున్న కంపెనీలకు ఉపశమనం లభిస్తుందని చెప్పవచ్చు. చాలా రోజుల తర్వాత కంపెనీలు మెరుగైన ఫలితాలు అందుకోవచ్చనే నివేదిక విడుదలైంది. ఈ ఆర్థిక సంవత్సరం 2026 రెండో అర్ధభాగంలో మెరుగైన డీల్స్ వృద్ధిని పెంచే అవకాశం ఉందని నివేదిక నొక్కి చెప్పింది. భారత ఐటీ కంపెనీల వ్యాపారం రెండో అర్ధభాగంలో వేగం పుంజుకోనుందని తెలిపింది. అందుకు పెద్ద క్లయింట్లతో భాగస్వామ్యాలు, ఏఐ-ఫస్ట్ సర్వీసులకు పెరుగుతున్న డిమాండ్ ప్రధాన కారణమని నివేదిక తెలిపింది. 'ఏఐ ఆధారిత ప్రాజెక్టులు, క్లయింట్ ఎంగేజ్మెంట్‌లో మెరుగుదల, విచక్షణా వ్యయాల ప్రక్రియలో మెరుగుదల వంటి కారణంలతో భారత ఐటీ కంపెనీల వ్యాపారం ఈ ఆర్థిక ఏడాది రెండో అర్ధభాగంలో మెరుగైన ఫలితాలు అందుకోనుంది' అని తన నివేదికలో సెంట్రమ్ రీసర్చ్ పేర్కొంది. భారత ఐటీ కంపెనీలు రికవరీ అయ్యేందుకు ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సెక్టార్లు దోహదం చేస్తాయని నివేదిక తెలిపింది. బలమైన ఒప్పంద పైప్‌లైన్, స్కేలబుల్ ఆధునీకరణ కార్యక్రమాల మద్దతుతో ఐటీ కంపెనీలు వేగంగా రికవరీ అవుతాయని నివేదిక తెలిపింది. అయితే, రిటైల్, ఆటోమోటివ్ సెగ్మెంట్లు ఇప్పటికీ వివిధ కారణాలతో ఒత్తడిలోనే ఉంటాయని పేర్కొంది. క్లౌడ్, డేటా, ఏఐలలో పెట్టుబడులు మధ్యస్థ డిమాండ్ పునరుద్ధరణకు దారితీస్తాయని తెలిపింది. ఐటీ సేవలలో స్థిరమైన వృద్ధిని నిర్ధారిస్తాయని, ఈ మార్పు కోసం క్లయింట్ల భాగస్వామ్యం బలంగా ఉందని నివేదిక పేర్కొంది. ఉద్యోగుల నిర్వహణ కూడా స్థిరంగా ఉందని రిపోర్ట్ తెలిపింది.

## పీఎంస్వనిధి పథకాన్ని డిజిటల్ రూపంలో పొందే ఛాన్స్




ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) వీధి వ్యాపారులకు గుడ్‌న్యూస్ ప్రకటించింది. పీఎం స్ట్రీట్ వెండార్స్ ఆత్మనిర్భర్ నిధి (పీఎంస్వనిధి), ఇతరబ్యాంకు సౌకర్యాల కోసం డిజిటల్‌పరిష్కారాలను ప్రారంభించినట్టు ప్రకటనలో వెల్లడించింది. దీనికోసం ప్రత్యేక డిజిటల్ ప్లాట్‌ఫామ్, ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చామని, దీనివల్ల వీధి వ్యాపారులు భౌతికంగా బ్యాంకు బ్రాంచుల నుంచి మాత్రమే కాకుండా ఇకపై డిజిటల్ మార్గాల ద్వారా ఈ పథకాన్ని మరింత సులభంగా యాక్సెస్ చేయవచ్చని వెల్లడించింది. కోవిడ్-19 మహమ్మారి కారణంగా జీవనోపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు సులభంగా నిధులు లభించేందుకు కేంద్రం తీసుకొచ్చిన పథకమే పీఎంస్వనిధి. బ్యాంకు నిర్ణయంతో దరఖాస్తు, డాక్యుమెంటేషన్ (ఈ-సంతకం), రుణ మంజూరు మొదలైన ప్రక్రియలు సరళంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయి. ఇది తమ జవాబుదారీతనాన్ని, టెక్నాలజీ వినియోగంలో నిబద్ధతను సూచిస్తుందని బ్యాంకు అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## ఐటీ, ఆటో, మెటల్, ఎఫ్ఎంసీజీ రంగాల్లో వెల్లువెత్తిన కొనుగోళ్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాలతో ముగిశాయి. ఐటీ, ఆటో, మెటల్, ఎఫ్ఎంసీజీ వంటి కీలక రంగాల్లో కొనుగోళ్ల మద్దతుతో పాటు, సానుకూల అంతర్జాతీయ పరిణామాలు సూచీలకు దన్నుగా నిలిచాయి. అమెరికాలో సుదీర్ఘ ఫెడరల్ షట్‌డౌన్‌కు ముగింపు పలికే బిల్లును అక్కడి సెనేట్ ఆమోదించడం ప్రపంచ మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపింది.ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 335.97 పాయింట్లు లాభపడి 83,871.32 వద్ద స్థిరపడింది. ఉదయం 83,671.52 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన సెన్సెక్స్, రోజంతా సానుకూలంగా కదిలింది. ఐటీ, ఆటో షేర్లలో నిరంతర కొనుగోళ్ల కారణంగా ఒక దశలో 83,936.47 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 120 పాయింట్లు వృద్ధి చెంది 25,694.95 వద్ద ముగిసింది.ఢిల్లీ పేలుడు ఘటనకు సంబంధించిన ఆందోళనలతో దేశీయ మార్కెట్ మొదట కాస్త బలహీనంగా ప్రారంభమైంది. అయితే, అమెరికాలో షట్‌డౌన్ ముగింపు వంటి సానుకూల అంతర్జాతీయ సంకేతాలతో వెంటనే కోలుకుని, రోజు గరిష్ఠ స్థాయి వద్ద ముగిసింది" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. రెండో త్రైమాసిక ఫలితాల సీజన్ దాదాపు ముగింపు దశకు చేరిందని, విస్తృత మార్కెట్ అంచనాలను మించి రాణించడంతో ఇది సానుకూలంగా ముగియనుందని ఆయన అభిప్రాయపడ్డారు.సెన్సెక్స్ బాస్కెట్‌లో బీఈఎల్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌టీ, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.

## 10 కొత్త బైకులను విడుదల చేయనున్న యమహా

ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ యమహా భారత మార్కెట్లో మరింత వేగంగా విస్తరించడంపై దృష్టి సారించినట్టు వెల్లడించింది. దీనికోసం దేశీయంగా తదుపరి దశ వృద్ధి ప్రణాళికలో భాగంగా 2026 చివరి నాటికి ఎలక్ట్రిక్ స్కూటర్లతో పాటు కొత్తగా 10 మోడళ్ల బైకులను విడుదల చేస్తామని ప్రకటనలో తెలిపింది. భారత టూవీలర్ మార్కెట్ మరింత విస్తించేందుకు, వృద్ధి సాధించేందుకు అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా దేశంలో మధ్యతరగతి ఆదాయం పెరుగుతుండటం ఇందుకు దోహదపడుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే తమ అమ్మకాలు 10 శాతం మేర పెరుగుతాయనే నమ్మకం తమకుందని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్, యమహా మోటార్ ఇండియా గ్రూప్ ఛైర్మన్ ఇటారు ఒటాని చెప్పారు. భవిష్యత్తులో ముఖ్యంగా స్కూటర్లు, ప్రీమియం, డీలక్స్ మోటార్‌సైకిళ్లపై దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. మొత్తం ప్రపంచ వాహన రంగం వృద్ధికే భారత్ కేంద్రంగా ఉంది. అందుకే ప్రీమియం, ఎలక్ట్రిక్ స్కూటర్ల విభాగంపై తాము ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నామన్నారు. కంపెనీ కొత్త ప్రణాళికల్లో భాగంగా 2026 చివరి నాటికి 10 కొత్త మోడళ్లు, 20కి పైగా అప్‌గ్రేడ్ ద్విచక్ర వాహనాలను తీసుకురానుంది. కాగా, కంపెనీ రెండు కొత్త మోటార్‌సైకిళ్లను విడుదల చేసింది. ఎక్స్ఎస్ఆర్155, ఎఫ్‌జెడ్-రేవ్ బైకులను కంపెనీ తీసుకొచ్చింది. 150-160సీసీ సెగ్మెంట్‌లో వీటిని లాంచ్ చేయగా, ఎక్స్ఎస్ఆర్ ప్రారంభ ధరను రూ. 1,49,990 (ఎక్స్‌షోరూమ్)గా, ఎఫ్‌జెడ్-రేవ్ ధరను రూ. 1,17,218(ఎక్స్‌హౌరూమ్)గా నిర్ణయించినట్టు కంపెనీ పేర్కొంది.




## జియోతో డబ్బు సంపాదన..

ఈ చిన్న పనితో రూ.72 వస్తూనే ఉంటారు. ముకేశ్ అంబానీ నేతృత్వంలోని దిగ్గజ టెలికాం సంస్థ రిలయన్స్ జియో మరో కొత్త తరహా ఆలోచనతో వచ్చింది. జియో డిజిటల్ ఛాంపియన్ పేరుతో సరికొత్త రిఫరల్ ప్రోగ్రామ్ లాంచ్ చేసింది. తమ అధికారిక సోషల్ మీడియా ఛానల్స్ ద్వారా ఈ కొత్త ప్రోగ్రామ్ ప్రకటించింది. తమ యూజర్లు నెట్‌వర్క్ రిఫర్ చేస్తూ వాటిని రివార్డ్స్‌గా మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. జియో స్టార్టర్ ప్యాక్‌లను ఇతరులకు రిఫర్ చేస్తూ కస్టమర్లు డబ్బులు సంపాదించుకోవచ్చు.అలాగే ఇతర బెనిఫిట్స్ సైతం లభిస్తాయి. అలాగే ఈజీమైట్రిప్ భాగస్వామ్యంతో లైఫ్ స్టైల్ రివార్డ్స్ సైతం అందిస్తోంది. ఎవరైనా జియో డిజిటల్ ఛాంపియన్ అయ్యే అవకాశం ఉంటుంది. ఎవరైతే ఇందులో చేరి డబ్బులు, రివార్డులు సంపాదించాలనుకుంటారో వారు జియోకు చెందిన డిజిటల్ ఛాంపియన్ వాట్సాప్ నంబర్ 80103 53535 నంబర్‌కు నఱ అని మెసేజ్ చేయాలి. దీంతో ప్రోగ్రామ్ సంబంధించిన వివ దీంతో వారికి సంబంధించిన తమ స్నేహితులు, బంధువుల షేర్ చేయాల్సి ఉంటుంది. ఎవరైనా రూ.349తో రీఛార్జ్ చేసుకున్నట్లయి అంటే రూ.72 వస్తాయి. అలా ఎ చేసుకుంటే అన్ని సార్లు వస్తూనే ఉ ఎన్ని రిఫర్స్ అనేది గరిష్ఠ పరిమితి లేదు. ఎన్నిసార్లైనా లింక్ పంప రీఛార్జ్ చేసుకోవచ్చు. రీఛార్జ్ చేసు ప్రతిసారి రూ.72 చొప్పున డబ గెలుచుకుంటారు. అలాగే అన టెడ్ రివార్డ్స్ పొందవచ్చు. అదనపు బెనిఫిట్స్ సైతం ఉన మీడియా హ్యాండిల్స్‌లో పేర్లను జియో పోస్ట్ చేస్తు టాప్-3కి గోవాట్రిప్ లభి రోజులు రెండు రా ఈజీమై ట్రిప్ ద్వారా పొందవచ్చు. కొత్తకస్టమర్లు సైతం ఈరిఫరల్ ప్రోగ్రామ్ బెనిఫిట్స్ పొందవచ్చు. షేర్ చేసిన లింక్ ద్వారా జియో సిమ్ యాక్టివేట్ చేసు కోవడం ద్వారా బెనిఫిట్స్ అందుతాయి.వారు పాపులర్ బ్రాండ్స్ నుంచి ఆఫర్స్ పొందవచ్చు. ఈజీమైట్రిప్ ద్వారా విమాన టికెట్లపై రూ.2,220 తగ్గింపు పొందడంతో పాటు హౌటల్ ఛార్జీలపై 15 శాతం తగ్గింపు లభిస్తుంది. అజియోలో రూ.1000 పైన కొనుగోలు చేస్తే 20 శాతం డిస్కౌంట్ లభిస్తుంది. స్విగ్గీలో రూ.499పైన ఆర్డర్ చేస్తే రూ.150 తగ్గింపు లభిస్తుంది. అయితే, ఈ బెనిఫిట్స్ క్లెయిమ్ చేసుకోవాలంటే కస్టమర్లు ఆన్‌లైన్ రిఫరల్ లింక్ ద్వారా జియో సిమ్ ఆర్డర్ చేసుకుని సెల్ఫ్ కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది.



## జడ్డూపై ఏడాది నిషేధం విధించిన ఐపీఎల్

విజయవంతంగా 18 సీజన్లు పూర్తి చేసుకున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ వచ్చే ఏడాది జరగనుంది. ఈ ఏడాది సీజన్‌కు ముందు మెగా వేలం జరగ్గా.. ఈసారి 2026ఐపీఎల్ కోసం మినీ వేలం జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది డిసెంబర్‌లో మినీ వేలం నిర్వహించనున్నారు. అయితే అంతకుముందు అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితాను (రిటెన్షన్ లిస్ట్) ప్రకటించాల్సి ఉంటుంది. ఇందుకోసం నవంబర్ 15 డెడ్‌లైన్ అని తెలుస్తోంది. అయితే.. ఇక్కడ రిటెన్షన్ గడువుకు ముందు ఇంట ర్నల్‌గా ఆయా ఫ్రాంఛైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్లను దక్కించుకునేందుకు ఇతర ఫ్రాంఛైజీలతో రహస్యంగా చర్చలు జరుపుతున్నాయి. దీనినే ట్రేడ్ డీల్ అనొచ్చు. ఈ ట్రేడ్ డీల్‌లో భాగంగా.. చెన్నై సూపర్ కింగ్స్ తమ స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా సహా సామ్ కరన్‌ను రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చి.. ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్‌ను దక్కించుకోవడం దాదాపు ఖాయమైందనే తెలుస్తోంది. అధికారిక ప్రకటనే రావాల్సి ఉంది. అయితే ఈ క్రమంలోనే రవీంద్ర జడేజాకు సంబంధించిన ఒక పాత వివాదం ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. అదే జడేజాపై ఐపీఎల్ నిషేధం విధించడం. అవును.. జడ్డూ 2010 ఐపీఎల్ సీజన్ ఆడలేదు. వివాదాస్పద వైఖరితో ఆ సీజన్.. జడేజాపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఏడాది పాటు నిషేధం విధించింది. దీని గురించి చాలా మందికి తెలిసుండదు. తెలిసినా ఇప్పుడు అది గుర్తుండి ఉండకపోవచ్చు. అసలు అప్పుడేమైందంటే.. రవీంద్ర జడేజా ఐపీఎల్ తొలి రెండు సీజన్లు (2008, 09).. రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అయితే తర్వాతి సీజన్ కోసం.. తన సొంత ఫ్రాంఛైజీ అయిన రాజస్థాన్ రాయల్స్‌కు తెలియకుండానే.. మెరుగైన కాంట్రాక్ట్ కోసం వేరే జట్టుతో (రిపోర్ట్స్ ప్రకారం ముంబై ఇండియన్స్ ) రహస్యంగా ట్రేడ్ డీల్ గురించి చర్చలు జరిపేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. అప్పుడు ఫైనల్ స్క్వాడ్ గడువు ముగిసిన తర్వాత చూస్తే.. జడేజా కాంట్రాక్ట్‌లో లేదు. ఈ వ్యవహారంపై అప్పటి ఐపీఎల్ కమిషనర్ లలిత్ మోదీ స్పందించాడు. ఆ సమయంలో జడేజా భారత్ తరఫున కేవలం 19 వన్డేలు, 5 టీ-20లు మాత్రమే ఆడాడు. అప్పుడు జడేజా ఐపీఎల్ నిబంధనల్ని ఉల్లంఘించి.. మరో ఫ్రాంఛైజీతో చర్చలు సాగించాడని అందుకు ప్రతిఫలంగా నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నాడు లలిత్ మోదీ. 'ఐపీఎల్ పాలక మండలి నిర్దేశించిన మార్గదర్శకాలు పవిత్రమైనవి.. వాటిని అందరు ఆటగాళ్లు కచ్చితంగా అనుసరించాలి. ఏ టీంతో అయినా, బీసీసీఐ లేదా ఐపీఎల్ యాజమాన్యంతో.. ఆటగాళ్లు గేమ్స్ ఆడటం, బ్లాక్‌మెయిలింగ్ చేయడం నిబంధనల ఉల్లంఘన కిందికే వస్తుంది. దానిని ఏమాత్రం ఉపేక్షించం.' అని లలిత్ మోదీ చెప్పాడు. దీంతో 2010 సీజన్ నుంచి జడేజా తప్పుకోవాల్సి వచ్చింది. తర్వాత 2011లో కొచ్చి టస్కర్స్ కేరళకు ప్రాతినిధ్యం వహించిన జడేజా.. 2012 నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చాడు.




## శ్రీలంకపై పాకిస్తాన్ విజయం

శ్రీలంక వర్సెస్ పాకిస్తాన్ మధ్య వన్డే సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నమెంట్‌లో భాగంగా తాజాగా జరిగిన మొదటి వన్డే మ్యాచ్ లో ఆరు పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది పాకిస్తాన్.ఈ మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్, నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 299 పరుగులు సాధించింది. పాకిస్తాన్ స్టార్ ఆటగాడు సల్మాన్ అఘా అద్భుతమైన సెంచరీతో దుమ్ము లేపాడు. 87 బంతుల్లోనే 105 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు సల్మాన్. ఇక 300 లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంక తేలిపోయింది. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయిన శ్రీలంక 293 పరుగులు మాత్రమే చేసింది. దీంతో ఆరు పరుగులు తేడాతో శ్రీలంక పై పాకిస్తాన్ విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా మాజీ కెప్టెన్ బాబర్ ఆజాం అందుకున్న క్యాచ్ వైరల్ గా మారింది. హారీస్ రవూఫ్ బౌలింగ్ లో సదీర సమరవిక్రమ స్లిప్ లో ఇచ్చిన క్యాచ్ ను బాబర్ డైవ్ చేసి మరీ అందుకున్నాడు. దీంతో మ్యాచ్ టర్న్ అయింది. చివరికి పాకిస్తాన్ విజయం సాధించింది. ఈ తరుణంలోనే బాబర్ అందుకున్న క్యాచ్ వైరల్ అవుతోంది.




## వన్డేల్లో కొనసాగాలంటే.. దేశవాళీల్లో ఆడాల్సిందే



టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. టీమ్‌ఇండియాకు వీరు ఆడాలంటే.. దేశవాళీల్లో పాల్గొనాల్సిందే అని వీరికి బీసీసీఐ సందేశం పంపింది. ఈ నేపథ్యంలో వారు డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్న విజరు హజారే ట్రోఫీలో పాల్గొనే అవకాశం ఉంది. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి బీసీసీఐ స్పష్టమైన సందేశం పంపింది. భారత్ కోసం వారు ఆడాలనుకుంటే.. తప్పకుండా దేశవాళీలో ఆడాల్సిందేనని తేల్చిచెప్పింది. వారిద్దరూ ఇప్పటికే టీ20, టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. వన్డేల్లో ఆడాలంటే.. మ్యాచ్ ఫిట్‌నెస్ కోసం వారు దేశవాళీల్లో ఆడాలి' అని బీసీసీఐ అధికారి ఒకరు అన్నా రు. రోహిత్ తాను విజరుహజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు తెలిపాడు. అలాగే నవంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌లో కూడా పాల్గొనేందుకు తాను ఆసక్తిగా ఉన్నా నని ఎంసీఏకు చెప్పాడు. సౌతాఫ్రికా, టీమ్ ఇండియా మధ్య నవంబర్ 30 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అతడు సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో చాలా తక్కువ మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం ఉంది. అయితే విరాట్ కోహ్లీ విజరు హజారే ట్రోఫీలో పాల్గొంటాడా? లేదా? అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. కోహ్లీ చివరిసారిగా 2010లో ఢిల్లీ తరఫున ఈ టోర్నీలో పాల్గొన్నాడు. సౌతాఫ్రికాతో టీమ్‌ఇండియా మూడు వన్డేలు ఆడనుంది. దీనికి సంబంధించిన స్క్వాడ్‌ను ఇంకా ప్రకటించలేదు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ హాఫ్‌సెంచరీ, సెంచరీతో మెరిశాడు. అలాగే వన్డే ఫార్మాట్లో నంబర్1 బ్యాటర్ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి బీసీసీఐ తప్పించే సాహసం చేయకపోవచ్చు. ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో మొదటి రెండు మ్యాచుల్లో డకౌట్ అయిన విరాట్.. చివరి వన్డేలో మాత్రం హాఫ్ సెంచరీతో ఫామ్‌లోకి వచ్చాడు.

## ఐపీఎల్‌లో కెప్టెన్సీ రికార్డులు..




అత్యధిక మ్యాచ్‌లకు సారథిగా ధోనీఐపీఎల్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించిన ప్లేయర్ లిస్ట్‌లో ఎంఎస్ ధోనీ ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. 2008లో ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లోనే ధోనీ సారథిగా బాధ్యతలు చేపట్టాడు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నాయకుడిగా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత అతడి సారథ్యంలోనే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఏకంగా ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి ప్లేయర్లు సైతం ఐపీఎల్ జట్లకు కెప్టెన్‌లుగా ఉన్నారు. కానీ వారిద్దరూ తమ కెరీర్ తొలి నాళ్లలో కేవలం ప్లేయర్లుగానే జట్టులో కొనసాగారు. దీంతో ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లకు సారథ్యం వహించిన ప్లేయర్ల లిస్ట్‌లో ధోనీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 72 మంది ప్లేయర్లు.. కెప్టెన్‌గా వ్యవహరించారు. ఇందులో కొందరు కేవలం ఒక్క మ్యాచ్‌కే సారథిగా ఉన్నారు. 36 మంది 20కి పైగా మ్యాచ్‌లలో జట్టు నడిపించారు. కేవలం నలుగురు మాత్రమే 100కు పైగా ఐపీఎల్ మ్యాచ్‌లలో టాస్‌కు వెళ్లారు. ఆ నలుగురూ కూడా భారత క్రీడాకారులే కావడం గమనార్హం.

# చక్కని ఆరోగ్యం

## గుండె నుంచి షుగర్ దాకా.. ఈ నూనె చేసే అద్భుతాలు

ఆలివ్ ఆయిల్ ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లతో నిండిన అత్యంత ఆరోగ్యకరమైన వంట నూనెలలో ఒకటి. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎందుకంటే ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొవ్వును పెంచుతుంది. అలాగే యాంటీఆక్సిడెంట్లు వాపును తగ్గించి అధిక కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. మనం వంటలో ఉపయోగించే నూనెలలో ఆలివ్ ఆయిల్ అత్యంత ఆరోగ్యకరమైనది అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కేవలం ఆరోగ్యకరమైన కొవ్వులే కాక, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉండటం వలన ఇది మన మొత్తం ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఆలివ్ ఆయిల్‌ను క్రమం తప్పకుండా తీసుకునే వారు ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఆలివ్ నూనెలోని మోనోశాచురేటెడ్ కొవ్వులు శరీరంలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీనివల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే ఇది శరీరంలో చెడు కొవ్వును తగ్గించి.. మంచి కొవ్వును పెంచడానికి సహాయపడుతుంది. నూనెలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలో మంటను తగ్గించి, అధిక కొలెస్ట్రాల్‌ను కూడా నియంత్రణలో ఉంచుతాయి. ఆలివ్ ఆయిల్ చర్మానికి అవసరమైన పోషణను అందించి.. ముడతలు లేకుండా యవ్వనంగా ఉంచుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ కణాల పునరుత్పత్తికి సహాయపడి, చర్మాన్ని మరింత మెరిసేలా చేస్తాయి. జ్ఞాపకశక్తి కోల్పోవడం, అల్జీమర్స్ వంటి వ్యాధులతో బాధపడేవారికి ఆలివ్ నూనె మెదడు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది నరాలకు సంబంధించిన క్షీణత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థకు సహాయం చేసి మలబద్ధకాన్ని నివారించడంలో ఆలివ్ ఆయిల్ చాలా బాగా పనిచేస్తుంది. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆలివ్ ఆయిల్ జుట్టు పెరుగుదలకు కూడా చాలా దోహదపడుతుంది. ఇది జుట్టు కుదుళ్లను పోషిస్తుంది. జుట్టు పెరుగుదలకు సరైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. దీనిని వాడటం వలన జుట్టుకు మెరుపు వచ్చి పొడవుగా, మందంగా, నిండుగా పెరిగేలా చేస్తుంది. ఆలివ్ నూనెను నేరుగా చర్మానికి, జుట్టుకు ఉపయోగించడమే కాకుండా వంటలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా ఈ ప్రయోజనాలన్నింటినీ పొందవచ్చు.



## డ్రాగన్ ఫ్రూట్‌తో హెల్త్ మ్యాజిక్..

డ్రాగన్ ఫ్రూట్ పీచు, ప్రోటీన్, ఐరన్ వంటి అనేక పోషకాలతో నిండి ఉంటుంది. ఇది నిస్సత్తువ, రక్తహీనతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయి. చక్కెర స్థాయిలను నియంత్రించి, గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచి, బరువును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది.డ్రాగన్ ఫ్రూట్. ఇటీవల ఈ విదేశీ పండు ఎక్కడ చూసినా విస్తృతంగా చర్చకు వస్తోంది. మన దేశంలో వీటిని విస్తారంగా పండించడం వల్ల ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ పండులో పీచు, మాంసకృత్తులు, ఇనుము, జింక్, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి.శారీరక నిస్సత్తువతో బాధపడేవారు కొన్ని డ్రాగన్ ఫ్రూట్ ముక్కలు తింటే తక్షణ శక్తిని పొందుతారు. అంతేకాదు, రక్తహీనతను అధిగమించడానికి ఐరన్ అధికంగా ఉండే ఈ పండును తీసుకోవడం ప్రయోజనకరం. డ్రాగన్ పండులో ఉండే పిటయా అనే ప్రత్యేక పోషకం శరీర రోగ నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్ ను నాశనం చేసి, క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో సహాయపడతాయి. ఇంకా, డ్రాగన్ ఫ్రూట్ లోని ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ వంటివి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి.



ఇది ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను మెరుగుపరచడానికి కూడా తోడ్పడుతుంది. ఈ పండు గింజల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. మెగ్నీషియం గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అధిక నీరు, పీచు పదార్థం ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, శరీర బరువును అదుపులో ఉంచడంలోనూ డ్రాగన్ ఫ్రూట్ దోహదపడుతుంది. ఈ విధంగా, డ్రాగన్ ఫ్రూట్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక పోషకమైన పండు.

## ఉసిరి తింటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు

ఉసిరికాయ ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన సూపర్ ఫుడ్. విటమిన్ సి కు నిలయం. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, దగ్గు, అలర్జీలను తగ్గిస్తుంది. మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్ అదుపులో ఉంచి, గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. శీతాకాలంలో రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను మీరు పొందవచ్చు. ప్రకృతి మనకు అందించిన అత్యంత విలువైన ఔషధాల్లో ఉసిరికాయ ఒకటి. శీతాకాలంలో పుష్కలంగా లభించే ఈ ఇండియన్ గూస్‌బెర్రీలో పోషకాలు అపారం. ఆయుర్వేదంలో దీనికి విశేష ప్రాధాన్యత ఉంది. ఉసిరికాయ విటమిన్ సి కి పవర్‌హౌస్‌గా పరిగణిస్తారు. ఒక చిన్న ఉసిరికాయలో ఉండే విటమిన్ సి ఒక నారింజ పండులో ఉండేదాని కంటే 20 రెట్లు ఎక్కువ. ఇది రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచి, శరీరాన్ని వైరస్లు, బ్యాక్టీరియాల నుంచి రక్షిస్తుంది. ముఖ్యంగా చలి కాలంలో ఇమ్యూనిటీని బలోపేతం చేస్తుంది.



శీతాకాలంలో ప్రతిరోజూ రెండు ఉసిరికాయలు తినడం వల్ల జలుబు, దగ్గు, అలర్జీ సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించిన హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. మధుమేహం ఉన్నవారికి ఉసిరికాయ చాలా మేలు చేస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. అంతేకాకుండా, ఉసిరికాయ రక్తపోటును, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిది.

## కిస్‌మిస్‌ని నీళ్లల్లో నానబెట్టి తింటున్నారా..?



ఎండుద్రాక్ష దీనినే కిస్మిస్ అని కూడా పిలుస్తారు.. ఈ కిస్మిస్‌తో లెక్కకు మించిన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, వీటిని సరైన సమయంలో సరైన విధానంలో తింటేనే అనుకున్న లాభాలు పొందుతారు. ఇందుకోసం కిస్మిస్‌లను రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయం పరగడుపున తీసుకుంటే అద్భుతమైన లాభాలున్నాయి. అవేంటో తెలిస్తే ఈ రోజు నుండి మొదలుపెడతారు. కిస్మిస్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు సంబంధిత సమస్యలు తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం వేళ చాలామందికి ఎనర్జీ తక్కువగా ఉండి నీరసంగా అన్పిస్తుంటుంది. ఈ సమయంలో కిస్మిస్ తినడం అలవాటు చేసుకుంటే చాలా మంచిది. ఇందులో నేచురల్ స్వీట్ ఉంటుంది. నానబెట్టిన కిస్మిస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి తినడం వల్ల తొందరగా కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంటుంది.శరీరానికి పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు కిస్మిస్‌తో లభిస్తాయి. కిస్మిస్‌లో పోలీఫెనోల్, ఫ్లెవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నాశనం చేస్తాయి. స్వెల్లింగ్ తగ్గిస్తుంది. సూక్ష్మ క్రిములు వృద్ధి చెందకుండా కాపాడుతాయి. గుండె వ్యాధులు, కేన్సర్ వంటి వ్యాధుల ముప్పు తగ్గుతుంది. కిస్మిస్ తినాల్సిన సరైన సమయం కిస్మిస్ తినే సరైన సమయం ఉదయం వేళ. రక్తహీనత దూరం చేస్తుంది. నానబెట్టిన కిస్మిస్‌లో ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. తద్వారా రక్తహీనత ఏర్పడకుండా కాపాడుకోవచ్చు. నానబెట్టిన కిస్మిస్‌లోని ఫ్రక్టోస్, గ్లూకోజ్ మీకు తక్షణ శక్తిని అందిస్తుంది. అలాగే రోజంతా ఉల్లాసంగా ఉండేలా చేస్తాయి. రెగ్యులర్‌గా వీటిని తింటే చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది. నానబెట్టిన కిస్మిస్‌లో ఓలినోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది దంతక్షయం ఏర్పడకుండా నివారిస్తుందని చెబుతారు. తద్వారా దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. నానబెట్టిన కిస్మిస్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బాడీలో సోడియం లెవెల్స్ బ్యాలెన్స్ చేస్తుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. నానబెట్టిన కిస్మిస్‌లో బోరాన్, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకల బలానికి సహాయపడతాయి. తద్వారా ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

## మెదడు ఆరోగ్యానికి పియర్‌ఫ్రూట్

ఈ రోజుల్లో మలబద్ధకం ఒక సాధారణ సమస్యగా మారింది. ఈ పరిస్థితి అస్తవ్యస్థమైన ఆహారపు అలవాట్ల వల్ల వస్తుంది. కానీ, మీరు ప్రయత్నిస్తే.. మీరు ఈ మలబద్ధకం నుండి బయటపడవచ్చు. దీని కోసం మీరు మీ ఆహారపు అలవాట్లను మెరుగుపరచుకోవాలి. ఇందు కోసం ఒక ఆకుపచ్చ పండు అద్భుతంగా ఉపయోగపడుతుంది. దీనిని తినడం ద్వారా మీరు మలబద్ధకం నుండి బయటపడగలరు. ప్రతి ఉదయం ఈ ఒక్క పండు తింటే చాలు.. మీ జీర్ణవ్యవస్థ యంత్రంలా వేగంగా మారుతుంది. మనం మాట్లాడుతున్న ఆకుపచ్చ పండు మీ జీర్ణ ప్రక్రియను వేగవంతం చేయడంలో కూడా సహాయపడుతుంది.ఈ ఆకుపచ్చ పండు పియర్. ముఖ్యంగా శీతాకాలంలో మీరు ప్రతిరోజూ తినాలి. పియర్ పండ్లలో ఫైబర్, విటమిన్ సి, ఫైటోన్యూట్రియెంట్లు, ప్రోటీన్, కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. పియర్‌లో అర్బుటిన్ ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, కాలేయాన్ని రక్షించే లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ పండు తినడం వల్ల మీ శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయి కూడా నియంత్రించబడుతుంది. పియర్ ఫ్రూట్.. ఈ పండు ఆరోగ్యానికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది అనేక రకాల వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇందులో విటమిన్ సి, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాపర్, జింక్, పొటాషియం, కాల్షియం మొదలైన పోషకాలు పియర్ ఫ్రూట్‌లో పుష్కలంగా ఉన్నాయి. ఈ పండు మలబద్ధకం, మధుమేహం సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పియర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు రోజువారీ ఆహారంలో ఈ పండ్లను చేర్చుకోవచ్చు.



## వేయించిన తెల్లనువ్వులు, బెల్లం కలిపి తింటే..

ఆ రోగాలకి దివ్య ఔషధం..?ఈ రోజుల్లో చాలా మంది అలసట, బలహీనత, రక్తహీనత, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలతో బాధపడుతున్నారు. ఇది స్పష్టంగా వారి ఆహారపు అలవాట్లను నిర్లక్ష్యం చేయడం, లేదంటే, అనారోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం వల్ల వస్తుంది. తినడం, త్రాగడం విషయానికి వస్తే ఏదో ఒకటి తినడం వల్ల మీ శరీరం ఆరోగ్యంగా ఉంటుందని అనుకుంటే పొరపాటే. వాస్తవానికి, మీరు ఆహార నియమాలను పాటించినప్పుడు శరీరం ఆరోగ్యంగా మారుతుంది. మరీ ముఖ్యంగా శీతాకాలంలో ఈ రెండు ఆహారాలను కలిపి తిన్నప్పుడు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నువ్వులు, బెల్లంతో కలిపి తీసుకుంటే శరీరానికి చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిలో పొటాషియం, సోడియం, ఐరన్ తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పిల్లల పోషణలో నువ్వులు, బెల్లం ప్రధాన పాత్ర పోషిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, మీరు బెల్లం, నువ్వులను కలిపి తినాలి. ఈ పదార్థాలు మీ వంటగదిలో సులభంగా లభిస్తాయి. మీరు వాటిని వివిధ



వంటకాల్లో కూడా ఉపయోగించవచ్చు. వేయించిన నువ్వులు.. బెల్లం కలిపి తింటే గుండె ఆరోగ్యం మెరుగుపడుతోంది. రక్తహీనత సమస్యతో ఇబ్బంది పడుతోన్న వారు.. ఐరన్ తక్కువగా ఉన్నవారు ఒక చెంచా వేయించిన నువ్వులు,బెల్లం కలిపి తింటే మంచిది. రోజుకు ఒక చెంచా నువ్వులు,బెల్లం కలిపి తింటే బరువు తగ్గుతారు. నువ్వులు,బెల్లం తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ త్వరగా తగ్గిపోతుంది.ఇది సహజంగా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. ప్రతిరోజు ఒకటి తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్, కాల్షియం లభిస్తుంది. చదువుకునే పిల్లలకు వీటిని పెడితే జ్ఞాపకశక్తి పెరుగుతుంది.నువ్వులు కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, ప్రోటీన్లకు మంచి మూలం. అవి గుండె జబ్బులు, ఎముక వ్యాధి ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బెల్లం ఇనుముకు మంచి మూలం. ఇది రక్తహీనతకు సహాయపడుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. చాలా మందికి విటమిన్ బి, ఐరన్ లోపం కారణంతో జుట్టు ఊడిపోతుంది, తెల్లబడుతుంది. జుట్టు సంరక్షణకు కూడా బెల్లంతో నువ్వులు కలిపి తీసుకోవడం మంచిది. ఇందులోని విటమిన్ ఈ చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. నువ్వు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.



# సినిమా



## అది నా లైఫ్‌లో స్పెషల్ చాప్టర్ అవుతుందని నమ్ముతున్నా..



'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి.. అనతి కాలంలోనే స్టార్ ఈమేజ్‌ను సొంతం చేసుకుంది. ఇక సంక్రాంతికి వస్తున్నాం, లక్కీ భాస్కర్ వంటి సినిమాలతో ఈ క్రేజ్ మరింత పెంచుకున్న మీనాక్షి ప్రజెంట్ వరుస చిత్రాలు అనౌన్స్ చేస్తూ సందడి చేస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు రెండు, మూడు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. అలాగే.. చిరంజీవి విశ్వంభరలో కూడా తాను భాగం అయినట్లు చెప్పుకొచ్చింది మీనాక్షి. 'ఇలాంటి పాత్రలే చేయాలని నేను ఎప్పుడు అనుకోలేదు. నటిగా ఎలాంటి పాత్ర వచ్చినా చేయాలి.. అప్పుడు మాత్రమే మన నటన విలువ తెలుస్తుంది. అయితే.. లక్కీ భాస్కర్ చిత్రంలో తల్లి రోల్ చేశాను. ఆ కథ, పాత్ర నాకు చాలా బాగా నచ్చాయి. అందుకే చేశాను. కానీ ఇకపై పిల్లల తల్లిగా కనిపించే పాత్రలు వస్తే మాత్రం చేయను.. మొహమాటం లేకుండా నో చెబుతా.. కానీ పెద్ద హీరోలతో కలిసి సినిమాలు చేయడానికి మాత్రం నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. అలా చేసే అవకాశం వస్తే దాన్ని కొత్త జానర్‌గా తీసుకుంటాను. సంక్రాంతికి వస్తున్నాం మూవీ షఉటింగ్‌ను బాగా ఎంజాయ్ చేశాం. ఇక మెగాస్టార్ చిరంజీవితో చేస్తున్న విశ్వంభర సినిమా నా కెరీర్‌లో స్పెషల్ ఛాప్టర్‌గా నిలుస్తుందని నమ్ముతున్నాను ' అంటూ చెప్పుకొచ్చింది. ఇక రూమర్స్‌పై స్పందిస్తూ.. నా గురించి ఏదైనా చెప్పాలంటే నేనే స్వయంగా చెబుతా.. నాకూ సోషల్ మీడియా ఉంది.. కాబట్టి ఇతరులు రూమర్స్ స□ష్టించాల్సిన అవసరం లేదు అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది మీనాక్షి. ప్రజెంట్ ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా.. విశ్వంభర లో తాను భాగం అయినట్లు కన్ఫర్మ్ అయింది.

## భావోద్వేగాలు జీవిత సత్యాలు



విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'రోలు గుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో, హీరోయిన్లుగా నటించారు. తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ, 'ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మా సినిమాపై ప్రశంసలు కురిపించారు. రియలిస్టిక్ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో సినిమాను అద్భుతంగా చేశారని అభినందించడం మా చిత్ర యూనిట్‌కు కొత్త ఎనర్జీ వచ్చింది. మ్యూజిక్ పై కూడా ఆయన ప్రశంసలు కురిపించారు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ లాంచ్ చేసిన మా సినిమాలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'ఖుషి' డైరెక్టర్ శివ నిర్వాణ మా సినిమా టీమ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రేక్షకులకు ఈ సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని భరోసా ఇచ్చారు. హీరో నాగార్జున పల్లా అథ్లెటిక్స్‌లో నేషనల్ గోల్డ్ మెడలిస్ట్. యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరిస్తాడు' అని తెలిపారు. 'నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు క□తజ్ఞతలు. ఇదే టీంతో మరో ప్రాజెక్టు చేయడానికి సిద్ధమవ్వడం చాలా సంతోషంగా ఉంది' అని హీరో నాగార్జున పల్లా చెప్పారు. నిర్మాత సౌమ్య చాందిని పల్లా మాట్లాడుతూ, 'ఇదొక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైంది. సినిమా బాగా వచ్చింది' అని అన్నారు.



## డిఫరెంట్ స్క్రీన్‌ప్లే..

అల్లరి నరేష్ నటిస్తున్న కొత్త చిత్రం '12ఎ రైల్వే కాలనీ'. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో 'పోలిమేర' సిరీస్ ఫేమ్ డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ,'నేను ఇప్పుడు వరకు చాలా జోనర్స్ చేశాను. కానీ ఇలాంటి థ్రిల్లర్ ఎప్పుడు చేయలేదు. ఫస్ట్ టైం ఇలాంటి జోనర్ ట్రై చేస్తే బాగుంటుందనిపించింది. చాలా మల్టీ లేయర్స్ ఉండే కథ. చాలా రేసి ఎగ్జైటింగ్ సినిమా ఇది. డైరెక్టర్ నాని సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరు విలన్ అవుతారనేది గెస్ చేయలేరు. ఆడియన్స్ అందర్నీ చాలా థ్రిల్ చేస్తుంది.ఈ సినిమా ఈనెల 21న మీ ముందుకు వస్తుంది' అని తెలిపారు. డైరెక్టర్ నాని మాట్లాడుతూ,'సినిమా మీద చాలా కాన్ఫిడెన్స్ ఉన్నాం. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు. షో రన్నర్ అనిల్ మాట్లాడుతూ,'మంచి కథతో, డిఫరెంట్ స్క్రీన్ ప్లేతో వస్తున్న సినిమా ఇది. 'పొలిమేర'లాగానే ఇది కూడా ఒక డిఫరెంట్ సినిమా. ఈ సినిమా ప్రతి ఒక్కరూ మాట్లాడుకునేలా ఉ ంటుంది. సస్పెన్స్ థ్రిల్లర్స్‌ని ఎంజాయ్ చేసే ఆడియన్స్‌కి ఇది మంచి ట్రీట్‌లా ఉ ండ బో తుంది' అని చెప్పారు..

## కెరీర్ స్టార్టింగ్‌లోనే ఈ అవకాశం రావడం



నా అదృష్టం దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ నటిస్తున్న ఈ చిత్రంలో రానా, సముద్రఖని కీలక పాత్రల్లో కనిపించన్నారు. దుల్కర్ సల్మాన్ 'వేఫేర్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్', రానా దగ్గుబాటి 'స్పిరిట్ మీడియా' సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా భాగ్యశ్రీ బోర్సే సినిమా విశేషాల్ని పంచుకున్నారు. 'కాంత నాకు చాలా స్పెషల్ ఫిల్మ్. ఫుల్ పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న క్యారెక్టర్. చాలా ఎక్సైటెడ్‌గా ఫీల్ అయ్యాను. దుల్కర్, రానాలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం అనేది మరింత ఆనందాన్ని ఇచ్చింది. న్యూ కామర్‌కి ఇలాంటి క్యారెక్టర్ దొరకడం అదృష్టం. ఒక చాలెంజ్‌గా ఈ క్యారెక్టర్‌ని తీసుకున్నాను. కుమారి క్యారెక్టర్‌కి ఏం కావాలో గ్రౌండ్ వర్క్ చేశాను. 1960 టైమ్స్‌ని రీ క్రియేట్ చేయాలి. అది చాలా టఫ్ జాబ్. ఈ సినిమా కోసం పాత తెలుగు తమిళ్ సినిమాలు చూశాను. శ్రీదేవి గారు సావిత్రి గారి నటన గమనించాను. వాటన్నిటినీ ఇన్స్‌పిరేషన్‌గా తీసుకుని కుమారిని కొత్తగా రీక్రియేట్ చేయడం జరిగింది. డైరెక్టర్ చాలా సపోర్ట్ చేశారు. కుమారి క్యారెక్టర్ చాలా అద్భుతంగా వచ్చింది. షఉటింగ్ అంతా చాలా పాజిటివ్‌గా జరిగింది. అందరం ఫ్రెండ్స్‌లా ఉండేవాళ్ళం. ఇది నేను 2023లో విన్న కథ అప్పటి నుంచి మాకు జర్నీ ఉంది. చాలా మంచి వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఉంది. ప్యూర్ పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్. ఒక న్యూ కామర్‌కి ఇలాంటి అవకాశం దొరకడం చాలా అరుదు' అంటూ చెప్పుకొచ్చింది.

## నా వల్ల కాదన్నా వినలేదు..

గత కొద్ది రోజుల నుంచి సినిమాల్లో బూతు కంటెంట్ మరీ ఎక్కువైపోతుంది. హీరో, హీరోయిన్ల మధ్య ఇంటిమేట్ సీన్స్ ఉండటం వల్ల ఫ్యామిలీ చిత్రాలు తగ్గిపోయాయి. అలాగే చాలామంది కుటుంబంతో కలిసి చూసేందుకు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అలాంటి సీన్స్ చేయడానికి మాకూడా ఇబ్బందిగానే ఉందంటూ ఓ నటి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె మరెవరో కాదు మంగళవారం, తండేల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఎన్నో సినిమాల్లో గ్లామర్ రోల్స్‌లో నటించి ప్రశంసలు, విమర్శలు పొందింది. తాజాగా, ఇంటర్వ్యూలో పాల్గొన్న దివ్య తన తొలి సినిమాపై షాకింగ్ కామెంట్స్ చేసింది.''నేను 'కళాపురుష్' అనే మలయాళం సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్‌లో నటించా. దర్శకుడు ఈ సీన్ గురించి వివరించిప్పుడు ఒప్పుకోలేదు. చుట్టూ జనం ఉండగా.. కెమెరాలలో రికార్డ్ అవుతుండగా నా వల్ల కాదని చెప్పేశాను. కోపం, బాధ ఇలా ఏ ఎమోషన్ అయినా చేస్తాను కానీ ఇంటిమేట్ సీన్స్‌లో చేయడం నా వల్ల కాదని చెప్పాను. అయినా వినలేదు.. డైరెక్టర్ చెప్పింది చేయాలని అన్నారు. కానీ ఆ తర్వాత నేను కూడా ఆలోచించా.. ఇలాంటి సీన్స్‌లో చేస్తే ప్రజలు నా గురించి, నా వ్యక్తిత్వం గురించి ఏమనుకుంటారో అనుకున్నా. కానీ టొవినో థామస్ కోసం షఉటింగ్ పూర్తి చేశా. 80 కేజీల బరువు ఉన్న నటుడు నాపై పడుకుని ఉన్నప్పుడు కెమెరా పొజిషన్‌కు తగినట్లుగా ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వాలి. కెమెరా ఉన్నంతసేపు అతడి కింద నలిగిపోవాల్సిందే. ఆ సమయంలో ముద్దును కూడా ఎంజాయ్ చేయలేం. లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా ఆ ఫీలింగ్ ఫేస్‌లో చూపించకూడదు. సహ నటుడు ఏం చేసినా కట్ చెప్పే వరకు భరిస్తూ ఉండాల్సిందే'' అని చెప్పుకొచ్చింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ గురించి తెలుసుకున్న వారంతా ఆశ్చర్యపోతున్నారు..



## ఇకపై అలాంటి మూవీస్ చేయను



తెలుగులో స్టార్ హీరోల చిత్రాల్లో నటించి ఫుల్ పాపులారిటీ దక్కించుకుని ఇండిస్ట్రీలో కొనసాగుతోంది. పలు హిట్స్‌ను తన ఖాతాలో వేసుకున్న అనూ ఇమ్మాన్యుయేల్ రెండేళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటోంది. మళ్లీ 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంతో రీ ఎంట్రీ ఇచ్చింది. కానీ ఇందులో హీరోయిన్‌గా కాకుండా సహనటిగా చేసి తన నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనూ స్టార్ హీరోలతో నటించి ఫీల్ అవుతున్నట్లు తెలిపింది. ''నటిగా సంత□ప్తి ఉన్నప్పటికీ.. నేను నా సినీ ప్రయాణం పట్ల చాలా అసంత□ప్తిగా ఉన్నా. పవన్ కళ్యాణ్, నాని, అల్లు అర్జున్, కార్తీ, శివ కార్తికేయన్ వంటి స్టార్ హీరోలతో నటించా. అయినా నా కెరీర్‌లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదని ఇప్పుడు రిగ్రెట్‌గా ఫీల్ అవుతున్నా. కొన్ని కమర్షియల్ చిత్రాల్లో నటించడం వల్ల నటిగా నాకు ఎలాంటి సంత□ప్తి రాలేదు. మనం ఎక్కువగా కనిపించే స్కోప్ ఉండదు కాబట్టి.. మొత్తంలో మనకి గుర్తింపు రాకుండా చేస్తారు. అందుకే ఇకపై అలాంటి సినిమాలే చేయను. నా పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే చేయాలని నిర్ణయించుకున్నాను. ప్రస్తుతం కొన్ని కథలు వింటున్నా.. ఓ సినిమా ఓకే చేశాను. త్వరలోనే దాని పూర్తి వివరాలు వెల్లడిస్తాను'' అని చెప్పుకొచ్చింది. కాగా.. త్వరలో అనూ 'బూమరాంగ్' (%దీశీశీఎవతీaఅస్త్ర%)చిత్రంలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినినిమాకు ఆండ్రీవ్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మైత్రీ ఆర్ట్స్ బ్యానర్స్‌పై లండన్ గణేశ్ నిర్మిస్తున్నారు. షఉటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం విడుదల తేదీని ఖరారు చేసుకోలేదు..

Printed and Published by M.Mahesh babu on behaly of **m/s Mahesh Publications** # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR: **Mahesh Babu** RNI No: **APTEL/2023/88162**, Phone No 9849499960, 9059696959 Email id:nandipatrika@gmail.com